PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 06.09.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 14 పేజీలు : 12, వెల : ₹ 4

Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
ISO 9001-2008
CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com



● లక్ష్యదళ గర్జన

» పోటెత్తిన జనప్రవాహిని

» సమైక్యగర్జనకు అపూర్వస్పందన

# నినదించిన నెల్లూరు

**ఇంటికొకరు లెక్కన... వీధివీధికి వందమంది లెక్కన... వూరువూరుకు వెయ్యిమంది చొప్పున... నెల్లూరుకు చేరుకున్నారు లక్షలాదిమంది వంతున. ఏ రోడ్డు చూసినా సమైక్యాంధ్ర నినాదాల హోరు... ఏ మూలచూసినా ప్రజలు బారులు తీరారు. దిక్కులు పిక్కటిల్లేలా, ఢిల్లీ పెద్దల గుండెలు అదిరేలా జైసమైక్యాంధ్ర అంటూ గర్జించింది సింహపురి నగరం. సింహాలై గర్జించారు సింహపురి జనం.**

నెల్లూరుజిల్లా చరిత్రలోనే ఇదో అపూర్వఘట్టం. కనీవిని ఎరుగని ఉద్యమస్వరూపానికి సాక్ష్యం. నింగి ఈనిందా, నేల పిగిలిందా అన్నట్లు వచ్చిన జనం... నగరమంతా ప్రభంజనం... సమైక్యాంధ్ర జేఏసీ ఇచ్చిన సమైక్యగర్జన పిలుపుకు జిల్లాలోని ప్రతిఊరు, ప్రతివాడా, ప్రతి వీధి కదిలివచ్చింది. జనం పదం కదిపి కదంతొక్కారు. సింహపురి నగరాన్ని జన సముద్రంగా మార్చారు.

ఈ నెల 5వ తేదీన రాష్ట్ర విభజనను నిరసిస్తూ సమైక్యాంధ్ర జేఏసీ ఇచ్చిన పిలుపుతో జనం లక్షలాదిగా పోటెత్తి వచ్చారు. నగరంలోని ఏ.సి. స్టేడియం ఇసుకేస్తే రాలనంతగా జనంతో నిండిపోయింది. జిల్లాలోని 46మండల కేంద్రాలు, అన్ని గ్రామపంచాయితీలు, మున్సిపాల్టీల నుండి ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారు. జిల్లాలోని అన్ని పాఠశాలల, కళాశాలల, నర్సింగ్‌స్కూల్స్, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల విద్యార్థులు, అన్ని ఉద్యోగవ్యాపార, వృత్తి, కార్మిక, కర్షక సంఘాల వారు, అన్నిరకాల యూనియన్‌లు సమైక్య సింహగర్జనలో పాల్గొన్నాయి. ఏ.సి. స్టేడియంకు దారితీసే అన్ని రహదారులు జనప్రవాహంతో కిక్కిరిసాయి. గూడూరు, నాయుడుపేట డివిజన్‌ల నుండి వచ్చిన (మిగతా 10వ పేజీలో)



శుభాకాంక్షలు
పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
చందాదారులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
వినాయకచవితి
శుభాకాంక్షలు.
సం/-

## సమైక్య శంఖారావం పూరిస్తూ...

# జిల్లాకొస్తున్న షర్మిల



సమైక్య శంఖారావం పూరిస్తూ దివంగత మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల చేపట్టిన బస్సుయాత్ర ఈ నెల 8వ తేదీన జిల్లాలో జరగనుంది. 7వ తేదీ రాత్రి బద్వేలులో బసచేసి, షర్మిల 8వ తేదీ ఉదయం అక్కడనుండి బయలుదేరి ఆత్మకూరుకు చేరుకుంటారు.

ఆరోజు ఉదయం 10గంటలకు ఆత్మకూరులో జరిగే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సంగం, బుచ్చిరెడ్డిపాళెం, యల్లాయపాళెం, రాజుపాలెం మీదుగా కావలికి చేరుకుంటారు. సాయంత్రం 4గంటలకు కావలిలో జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు. రాత్రికి కావలిలోనే బసచేసి 9వ తేదీ ఉదయం ప్రకాశంజిల్లాకు బయలుదేరుతారు. షర్మిల సమైక్య శంఖారావం బస్సుయాత్రను దిగ్విజయం చేసేందుకు జిల్లా వైకాపా నాయకులు అన్ని సన్నాహాలు చేస్తున్నారు.

# సాగడమా... ఆగడమా?

- అమెరికాకు వెళ్లిన సోనియా
- తెలంగాణ నోట్ అంటూ రెచ్చగొడుతున్న షిండే
- ఉద్యమాలకు తలొగ్గుతున్న సీమాంధ్రనేతలు
- పరిష్కారానికి చొరవచూపని ప్రధాని
- రాష్ట్ర పరిస్థితులపై స్వరం పెంచిన కిరణ్
- ఉక్కిరిబిక్కిరవుతున్న అధిష్టానం


దాదాపు ఒకటిన్నరనెల... ఒక్క బస్సు కదలడం లేదు... ఒక్క ఆఫీసు తెరవడం లేదు... ఏ ఒక్క అధికారి టేబుల్ మీదున్న ఒక్క ఫైలూ కదలడం లేదు. ఉద్యోగులకు జీతాల్లేవు... కార్మికులకు వేతనాల్లేవు... వ్యాపారులకు లాభాల్లేవు... విద్యార్థులకు క్లాసుల్లేవు... అయినా సంకల్పం చెక్కుచెదరడం లేదు. ఒకటిన్నర నెల కాదుకదా... ఒకటిన్నర సంవత్సరమైనా సరే... ఈ దీక్ష, ఈ ఉద్యమం ఇలాగే కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ప్రజలే స్వచ్ఛందంగా నిర్మించి నిర్వహిస్తున్న ఉద్యమం కాబట్టి ఏ ఒక్కరు కూడా ఈ ఆందోళనల మూలంగా మేము ఇబ్బంది పడుతున్నామనే భావనకు లోనుకావడం లేదు. రాష్ట్ర విభజన ప్రకటనను నిలిపేదాకా ప్రజలు విశ్రమించేటట్లు లేదు.

రాష్ట్ర విభజనపై సీమాంధ్రలో వెల్లువెత్తిన ఆందోళనలు చూసి కాంగ్రెస్ అధిష్టానానికి కూడా జడుపుజ్వరం పట్టుకుంది. విభజనపై వెనకడుగు వేసేది లేదని తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అన్నట్లు తలతిక్కగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పెద్దలు కూడా ఈ ఆందోళనలు చూసి అయోమయంలో పడ్డారు. ప్రజల ఆగ్రహావేశాలు చూసి కాంగ్రెస్ అధిష్టానానికి జీహుజూర్ అంటూ సరెండరయున్న సీమాంధ్ర కేంద్రమంత్రులు, ఎంపీలు కూడా ఇప్పుడు ఆలోచనలో పడ్డారు. ప్రజల ఆందోళనలలో పాలుపంచుకోకపోతే తాము ఎక్కడ దొరికితే అక్కడ తంతారని భయపడుతున్నారు.

రాష్ట్రంలో ఒకటిన్నర నెల నుండి ఆందోళనలు జరుగుతున్నాయి. దేశ చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో సమైక్యాంధ్ర ఉద్యమం జరుగుతుంది. ఇక్కడ చిచ్చుపెట్టిన సోనియాగాంధీ వైద్యపరీక్షలంటూ అమెరికా వెళ్లిపోయింది. మన ప్రధాని ఎప్పటిలాగే మరబొమ్మలా వ్యవహరిస్తున్నారు. ఆందోళనల కారణంగా 6కోట్ల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఆయనకు చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఇక విభజనపై వేసిన ఆంటోనీ కమిటీయే అన్నీ చూడాలి. ఆంటోనీ కమిటీ ముందు సీమాంధ్రనేతలు గట్టిగానే మాట్లాడారు. సమైక్యాంధ్రగానేలా గర్జిస్తున్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆంటోని కమిటీ ముందు తన వైఖరిని కుండబద్దలు కొట్టారు. హైదరాబాద్, నీళ్లు ఇతరత్రా సమస్యలను పరిష్కరించకుండా విభజనపై ఒక్క అడుగుకూడా ముందుకేయొద్దని, వీటికి పరిష్కారం చూపకుండానే తెలంగాణ నోట్ తయారు చేస్తున్నామని హోంమంత్రి షిండే ఎలా ప్రకటిస్తారని ఆయన నిలదీసారు. సోనియాకు బానిసలుగా మారిన సీమాంధ్ర కేంద్రమంత్రులు ఆంటోనీ కమిటీ ముందు తమ వాదనను బలంగానే (మిగతా 10వ పేజీలో)

# మునిగే నావలో... నిలిచేదెవరు?

## • కాంగ్రెస్ నుండి వైకాపా, దేశంలకు వలసలు




**ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ అంటే చిరంజీవి కొత్తసినిమాకు టిక్కెట్ దొరికినంత కష్టంగా వుండేది. 2009 ఎన్నికల దాకా కూడా అదే పరిస్థితి. ఆ పార్టీ టిక్కెట్ల కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా అడ్డమైన నాయకులందరి కాళ్లు పట్టుకోవాల్సి వచ్చేది. ఇటీవలకాలం వరకు జిల్లాకు చెందిన ఓ పెద్ద నాయకుడైతే జిల్లాలోని పార్టీ టిక్కెట్లన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకుని తనకిష్టమొచ్చిన వారికే ఇచ్చేవాడు. కొన్ని టిక్కెట్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మేసుకునేవాడు కూడా! కాంగ్రెస్ టిక్కెట్లకు నిన్నటిదాకా వున్న డిమాండ్ అలాంటిది.**

మరి రేపటి పరిస్థితేమిటి? కాంగ్రెస్ నుండి పోటీచేయాలంటేనే నాయకులు భయపడే వాతావరణం ప్రస్తుతం నెలకొంది. సీమాంధ్రలోని 13జిల్లాల ప్రజల దృష్టిలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పెద్ద విలన్‌గా మారింది. వాస్తవానికి అంతకుముందే రాష్ట్రంలో ఆ పార్టీ పట్ల వ్యతిరేకత నెలకొంది. రాష్ట్ర విభజన ప్రకటన చేసాక ఆ పార్టీపై సీమాంధ్ర జిల్లాల్లో మరింత వ్యతిరేకత పెరిగింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీని మునిగిపోయే నావగా భావిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీలవైపు దృష్టి సారిస్తున్నారు.

జిల్లాలో తీసుకుంటే ఒకప్పుడు కాంగ్రెస్ నాయకులుగా వున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎల్లసిరి గోపాలరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్ వంటి నాయకులంతా వైయస్సార్సీపీలోకి వెళ్లిపోయారు. మిగిలిన కాంగ్రెస్ నాయకులలో బలంగా వుండేది ఆనం సోదరులే! కాంగ్రెస్ మునిగినా, తేలినా వాళ్లకు కాంగ్రెస్‌పార్టీని వదిలే ఉద్దేశ్యం కనిపించడం లేదు. పోతే రాష్ట్ర విభజనకు పూనుకోవడం పట్ల సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి కాంగ్రెస్ మీద కోపంతో వున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన కాంగ్రెస్‌లో వుంటాడనేది అనుమానమే. నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డికి తెలుగుదేశంపార్టీ వాళ్లు వల విసురుతున్నట్లుగా తెలుస్తుంది. మరి ఆయన భవిష్యత్ నిర్ణయం ఎలావుంటుందో చూడాలి. కేంద్రమంత్రి స్థాయిలో వుంది కాబట్టి మునిగినా తేలినా పనబాక లక్ష్మి దంపతుల రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ నావలో కొనసాగాల్సిందే! మాగుంట పార్వతమ్మ రాజకీయాలకు దూరంగా వుంటుంది. మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగడం సందేహమే. కోవూరు మాజీఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పక్కచూపులు చూస్తున్నట్లుగా తెలుస్తుంది. ఆయనను తెలుగుదేశంలోకి లాగే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మాజీఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మంత్రి ఆనం పట్ల కినుకు వహించి వున్నారు. కాకపోతే ఆయన ఒకసారి వైకాపాలోకి పోయి వచ్చాడు కాబట్టి ఇక ఆ పార్టీలోకి పోలేకపోవచ్చు. వీళ్లే కాకుండా మరికొందరు కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్‌లో వుంటారా? లేక పార్టీ మారుతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.


అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త, ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారము షాపు గలదు.




## వ్యాపారులకు నష్టం.. కార్మికులకు కష్టం

# ఆందోళనలతో ఆగిన బ్రతుకులు

**రాష్ట్ర విభజన చిచ్చుపెట్టి కేంద్రప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను వీధులపాల్జేసింది. ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఆందోళనల ప్రభావం ప్రతిఒక్కరిమీదా పడుతోంది.**

జిల్లాలో నెలరోజులపైనుండి సమైక్యాంధ్ర ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నెల రోజుల పాటూ వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా స్థంభించిపోయాయి. ఆందోళనల మూలంగా రవాణా స్థంభించింది. దీంతో నిత్యావసర వస్తువులు, కూరగాయల వంటి సరుకుల రేట్లు విపరీతంగా పెరిగాయి. రేట్లు పెరగడంతో కొనుగోళ్లు తగ్గాయి. షాపులు, మాల్స్ వంటి వాటిలోనూ వ్యాపారాలు తగ్గాయి. జిల్లా నుండి రోజుకు 10కోట్ల విలువచేసే బియ్యం ఎగుమతి జరుగుతుంటుంది. రెవెన్యూ అధికారులంతా సమ్మెలో వుండడంతో పర్మిట్లు ఇచ్చేవాళ్లు లేక బియ్యం ఎగుమతులు ఆగిపోయాయి. వాణిజ్య పన్నుల శాఖకు జిల్లాలో జరిగే ప్రతి వ్యాపార లావాదేవీ మీద 4 నుండి 14శాతం వరకు పన్ను వసూలవుతుంది. దీనిద్వారా నెలకు 25కోట్ల రూపాయలు వాణిజ్య శాఖకు జమయ్యేవి. నెలరోజులుగా ఆ శాఖ ఉద్యోగులు కూడా ఆందోళనలలో పాల్గొంటుండడంతో ఈ పన్నులు వసూలుచేసేవారు లేరు. ఇక జిల్లాలో 300బ్యాంకుల శాఖలు వున్నాయి. ఈ బ్యాంకులన్నీ ఒకరోజు మూతపడితేనే వందకోట్లకు పైగా లావాదేవీలు ఆగిపోతాయి. ఇటీవల బ్యాంకులకు కూడా సమైక్యసమ్మె సెగ తగలడం తెలిసిందే. జిల్లాలో 800 బంగారు దుకాణాలున్నాయి. వీటిద్వారా నెలకు 30కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. శ్రావణమాసంలో అయితే వ్యాపారం ఇంకా ఎక్కువ జరుగుతుంది. కాని కరెక్ట్‌గా శ్రావణమాసంలోనే

(మిగతా 10వ పేజీలో)

శ్లో॥ నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావక: ॥
నచైనం క్లేదయంత్యాపో నశోషయతి మారుత: ॥ (గీత)



## సంస్మరణ

మా అందరిలో ఒకడిగా, మాకందరికీ తోడుగా
నీవు లేని ఈ లోకం, రూపుదాల్చిన శోకం!
మా గుండెల్లో గుడి కట్టి పదిలంగా నిలిచావు.
మా హృదయాల్లో కలకాలం జీవించే ఉంటావు!!

నీ స్మృతిలో...

స్వప్న - భార్య

జె.వి.రెడ్డి - తండ్రి
జానకి - తల్లి

కుమార్తెలు - అల్లుడు
సంజన - కుషాన్
సుస్మిత

చెల్లెలు - బావ
శరణ్య - డా॥ అశోక్

మేనల్లుడు - మేనకోడలు
అస్విన్ - షీనా

మరియు
కుటుంబసభ్యులు

# జక్కా హర్షవర్ధన్‌రెడ్డి

జననం: 04.10.1957   మరణం: 07.09.1997

PDF Compressor Free Version



# కల్యాణ వైభవం...!



గృహనిర్మాణంలో ప్రసిద్ధిగాంచిన వంశీరామ్ బిల్డర్స్ మేనేజింగ్ పార్టనర్ తిక్కవరపు జనార్ధన్‌రెడ్డి - శ్రీమతి మంజులల కుమారుడు **వంశీరామ్ - శ్రుతి**ల కల్యాణం ఆగష్టు 25వ తేదీ హైదరాబాదులో జరిగింది. కల్యాణ వేడుకతో పాటు 26వ తేదీ జరిగిన రిసెప్షన్, 27వ తేదీ హయత్ హోటల్ ఆర్కిటెక్ట్ మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆత్మీయ విందులో నగర ప్రముఖులు, అధిక సంఖ్యలో నెల్లూరీయులు పాల్గొని నవవధూవరులను ఆశీర్వదించారు.
వంశీ, శ్రుతిలకు "లాయర్" శుభాశీస్సులు.



డాక్టర్ జెట్టి ప్రమోదన్‌రెడ్డి - కామాక్షిల కుమార్తె **డా॥ మేఘన - డా॥ ఆదర్శ్**(తిరుపతి వాస్తవ్యులు పెళ్లేటి మోహన్‌రెడ్డి - సులోచనల కుమారుడు)ల పరిణయం ఆగష్టు 29వ తేదీ నెల్లూరులో వైభవంగా జరిగింది.
కొత్తజంటకు 'లాయర్' శుభాభినందనలు.



చేజర్ల మండలం పుల్లనీళ్ళపల్లి గ్రామ వాస్తవ్యులు మాగంటి ప్రసాద్‌నాయుడు అన్న కుమార్తె **తేజశ్విని - మహేష్**(మహబూబ్‌నగర్‌జిల్లా గద్వాల్ వాస్తవ్యులు కల్వకూరి కృష్ణయ్యనాయుడు - శారదల కుమారుడు)ల కల్యాణం ఆగష్టు 29వ తేదీ నెల్లూరులోని కిలారి తిరుపతినాయుడు కల్యాణ మండపం నందు వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభదీవెనలు.

## వివేకానంద 150వ జయంత్యుత్సవం


స్వామి వివేకానంద 150వ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని ఈనెల 11న నెల్లూరులో దేశభవితకు యువత పరుగు 3కేరన్‌ను నిర్వహించనున్నట్లు ఉత్సవ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడుముల అశోక్‌రావు తెలిపారు. వీఆర్‌సి మైదానం నుంచి ఉదయం 9.30గంటలకు 15వేల మందితో ఈ పరుగు ప్రారంభమవుతుందన్నారు. తదుపరి 11గంటలకు బహిరంగసభ వుంటుందని, యువతలో చైతన్యం, దేశభక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గోడపత్రాలు, జేబుపత్రాలు ఆవిష్కరించారు.

## ఇన్సాఫ్ కార్యదర్శిగా "రవూఫ్"



సిపిఐ అనుబంధ సంస్థ ఇన్సాఫ్ నగర కమిటీ కార్యదర్శిగా మహ్మద్‌రవూఫ్‌ను ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో వి.రామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర ఇన్సాఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షకార్యదర్శులుగా షేక్ రియాజ్, మహ్మద్ రవూఫ్‌లతో పాటు 21మందిని కమిటీసభ్యులుగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశంలో షేక్ అహ్మద్‌బాషా షేక్ మునీర్, షాన్‌వాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని మహానేత వై.యస్.



కరెంట్ ఆఫీసు సెంటర్‌లో...



గాంధీబొమ్మ సెంటర్‌లో...

మహాజననేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి నాల్గవ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో, పట్టణాలలో, గ్రామాలలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, వై.యస్. అభిమానులు వైయస్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళు లర్పించారు. నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. వైయస్సార్‌సిపి నెల్లూరుసిటీ నియోజకవర్గ సమన్వయకర్త అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డికాలనీ, మైపాసెంటర్, సత్యనారాయణపురం, ఏసీనగర్, ఆదిత్యనగర్, సబే దారుపేట, బృందావనం, కోటమిట్ట తదితర ప్రాంతాల్లో వైయస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఏసీనగర్ బస్టాప్‌సెంటర్‌లో వైయస్సార్ చిత్రపటానికి అనిల్‌కుమార్‌యాదవ్ నివాళులు అర్పించారు. ఆదిత్యనగర్‌లోని చిల్డ్రన్స్‌పార్క్ వద్ద మహానేతకు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌లు నివాళు లు అర్పించారు. వెంకటేశ్వర పురం సెంటర్ సత్యనారాయణపురంలో, విజయమహల్‌గేటు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని అనిల్ కుమార్ ప్రారంభించారు. రేబాల చిన్నపిల్లల ఆసుపత్రిలో బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీచేసారు. బాలాజీనగర్‌లోని విశాలాక్షి వృద్ధాశ్రమంలో నాగూర్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. మూడవ మైలు సెంటర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, కొండారెడ్డి, దశయ్య చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కరెంట్‌ఆఫీసు సెంటర్‌లోని వైయస్సార్ విగ్రహానికి ఆనం జయకుమార్‌రెడ్డి నివాళులు అర్పించారు. మూలాపేటలోని వైయస్సార్ విగ్రహానికి మైనార్టీనేత వహీద్‌బాషా ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. బారకాసుసెంటర్‌లో ఎంఎస్ షబ్బీర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. జూబ్లీ ఆసుపత్రిలో విద్యార్థి విభాగం నాయకుడు హాజీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేసారు. నర్తకిసెంటర్‌లో వైయస్సార్ చిత్రపటానికి నర్తకి థియేటర్ మేనేజర్ శ్రీనివాసులురెడ్డి ఘననివాళులు అర్పించారు. కపాడిపాలెంలో అరవ ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.

# జాతీయస్థాయిలో నారాయణ విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డి

నెల్లూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థి ఎండీ ముజదీద్ జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం, పేపర్ ప్రెజెంటేషన్‌లో ప్రథమ బహుమతి సాధించారు. స్పీచ్ ఇయర్ ప్రొటెక్షన్ రియల్ టైం మానటరింగ్ యూజింగ్ మైక్రో కంట్రోలర్ చెన్నైవారు ఈ పోటీలు నిర్వహించారని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 3న కళాశాల ప్రాంగణంలో ఆ విద్యార్థిని కళాశాల ఇన్‌చార్జి ఐ.ప్రభాకరరెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జి చంద్రమోహన్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ భార్గవ్‌రామ్ తదితరులు అభినందించారు.

# వాసవి వారోత్సవాలు



జాతీయనేతల పటాలు పంపిణీ చేస్తున్న క్లబ్‌సభ్యులు

వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుగు వారోత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం సెప్టెంబర్ 1వతేదీ నుండి 6వతేదీ వరకు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 1వతేదీ వాసవి క్లబ్ వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాలలువేసి కేక్‌కట్‌చేసి వారోత్సవాలు ప్రారంభించారు. రెండోరోజు పసుమర్తి గౌతమి జన్మదినం సందర్భంగా విశ్వజనని అనాథాశ్రమం వారికి గ్యాస్‌స్టవ్, హాట్‌క్యారియర్, హాట్ బాక్స్, దోశల పెనం అందజేయడం జరిగింది. అలాగే మూడోరోజు మట్టి బొమ్మలు తయారుచేయడంలో అవగాహన కల్పించి అనంతరం వారికి మట్టి వినాయకుని ప్రతిమలు అందజేశారు. నాలుగో రోజు విశాలాక్షి వృద్ధ ఆశ్రమంలోని ఆడవారికి చీరలు, మగవారికి పంచెలు పంపిణీచేయడం జరిగింది. ఐదో రోజు ఉపాధ్యాయ దినోత్సవం నవాబుపేట పత్తివారి స్కూలులో జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించి, స్కూలుకి జాతీయ నాయకుల చిత్రపటాలను బహూకరించడం జరిగింది. ఆరవరోజు జర్నలిస్ట్‌డేని ఘనంగా నిర్వహించారు. పై కార్యక్రమాలలో వాసవిక్లబ్ అధ్యక్షులు చలువాది శరత్‌కుమార్, వెంకటేశ్వర్లు, కిషోర్, మల్లి, మురళీకృష్ణ(ఎస్‌వెస్‌డి) మరియు వనిత క్లబ్ అధ్యక్షురాలు చలువాది ఉమారాణి, రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

# మందుబాబులకు డిఎస్పీ దేహశుద్ధి

పూటుగా మద్యం సేవించి రోడ్డుపై వెళ్తున్న మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వీరంగం చేస్తున్న మందుబాబులకు నగర డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి ఫుల్‌టిఫిన్ (దేహశుద్ధి) ఇచ్చారు. వివరాల్లోకి వెళితే నెల్లూరు నగరం ఆర్ఆర్‌వీధి నర్తకిసెంటర్ ప్రాంతంలో ఉన్న ఓ బార్‌లో కొంత మంది ఆకతాయిలు మద్యంసేవించి రోడ్డుపై వెళ్తున్న మహిళలను దూషిస్తుండడంతో కొంత మంది ఈ విషయాన్ని డిఎస్పీకి సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న డిఎస్పీ, సిబ్బంది వీరంగం సృష్టిస్తున్న మందుబాబులను పట్టుకుని రోడ్డుపైనే ఫుల్‌గా టిఫిన్(దేహశుద్ధి) ఇచ్చారు.

PDF Compressor Free Version






## అక్రమ కాంప్లెక్స్‌లు

నెల్లూరు దర్గామిట్ట కెవిఆర్ పెట్రోల్ బంకు దగ్గర అక్రమ షాపింగ్ కాంప్లెక్స్‌లు కడుతున్నారు. రోడ్డును ఆక్రమించి ప్లాన్‌కు విరుద్ధంగా కడుతున్న ఈ కాంప్లెక్స్ వల్ల ట్రాఫిక్‌కు ఎంతో ఇబ్బందిగా వుంటుంది. ఇప్పటికే అక్కడున్న కల్యాణ మండపాలతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ అక్రమకట్టడాల నిర్మాణాన్ని అరికట్టాలి.

బాషీ, నెల్లూరు.

## హైకమాండ్‌కు లోమైందు

తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ బుద్ధితక్కువగా ప్రవర్తిస్తోంది. రాహుల్‌గాంధీని రిమోట్ ప్రధానిగా చేయాలనే దూ(దు)రాలోచనతో, ఆంధ్రప్రదేశ్‌ను మూడు ముక్కలుగా చేయడానికి సిద్ధపడిందే తప్ప, ఇరు ప్రాంతాల బాగోగులను పట్టించుకోలేదు. అందుకే అన్నారు పెద్దలు 'ఆత్రగాడికి బుద్ధి మట్టం' అని. ఓట్లు, సీట్ల కోసమేనా సోనియా పాట్లు, ఫీట్లు! 2014లో వాళ్లకు వచ్చేవి సీట్లు, ఓట్లు కాదు. వారికి వచ్చేది అగచాట్లు! దేశంలోని ప్రధానపార్టీలన్నీ మగధీర జగన్ని, ఫైర్‌బ్రాండ్ మమతా బెనర్జీని చూచి ధైర్యం తెచ్చుకోండి. సోనియాగాంధీ ప్రధాని పదవికి, తెలంగాణ ఏర్పాటుకు లింకుపెట్టింది కాబట్టే 2014లో సమర్థుడైన వాణ్ణి దేశప్రధానిగా ఎన్నుకోవడం ఎంతైనా అవసరం. మన్మోహన్ సింగ్ రిమోట్‌పాలనతో భారతదేశ పరువు పోయింది. పరువుపోయినా ఫర్వాలేదు రిమోట్ ప్రధాని కావాలని, సోనియా భజనపరులు కోరుకోవడం దేశానికి అరిష్టం!

కురుగూరు రంగనాథం, నెల్లూరు.

## మొరటోడి చేతికి మల్లెపువ్వు

రాష్ట్ర విభజన వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్టానం దిగ్విజయ్ సింగ్‌కు అప్పగించడం మొరటోడి చేతికి మల్లెపువ్వు ఇచ్చినట్లుగా వుంది. అహంకారి, తలతిక్కమనిషి, ప్రజల సమస్యలను అర్థం చేసుకునే నాయకుడు కూడా కాదు. తన అహంభావం, నిరంకుశ ధోరణులతో సీమాంధ్రులను మరింతగా రెచ్చగొడుతున్నారు.

ఏ. రాజీవ్‌రెడ్డి, హైదరాబాద్.

# 'ప్రభా'తం

రాష్ట్రం మంటల్లో పడి నెలరోజులు దాటింది. ఓట్లు, సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం అడ్డగోలుగా చేసిన విభజన ప్రకటనకు రాష్ట్రం వల్లకాడుగా మారింది. దేశాన్ని పరిపాలించే పెద్ద మనుషులలో సమదృష్టి లోపించింది. ఒక కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి ఏమేరకు కసరత్తు చేయాలో అది చేయకపోగా అడ్డగోలు మాటలు, అహంకారపు ధోరణితో ప్రజలను రెచ్చగొట్టారు. దేశంలోని అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూడాల్సిన కేంద్రం సీట్లే లక్ష్యంగా చేసిన విభజన ప్రకటన వల్ల అభివృద్ధిలో పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అంధకారంలో పడింది.


తెలుగుజాతిని రెండుగా చీల్చే కుట్ర వెనుక ఎవరి స్వార్థం వాళ్లు చూసుకున్నారు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారికున్నాయి. ఈ ప్రక్రియ నుండి ముందుగా రాజకీయ ప్రయోజనం ఆశిస్తున్న పార్టీ కాంగ్రెస్. రాష్ట్రంలో పూర్తిగా మునిగిపోయే పరిస్థితుల నుండి బయటపడి కనీసం తెలంగాణలోనైనా 10లోక్‌సభసీట్లు తెచ్చుకోగలిగితే రాబోయే లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్‌ను దేశ ప్రధానిగా చేయడానికి ఉపకరిస్తుందని ఆ పార్టీ ఆశ. అందుకే రౌడీ పంచాయితీ మాదిరిగా తెలంగాణ ప్రకటన చేసి సీమాంధ్రకు తీరని ద్రోహం చేసింది.

ఇక బీజేపీది మొదటినుండి తెలంగాణ అనుకూలవాదమే. రాజధాని వున్న రాష్ట్రం విడిపోతామని చెప్పడం చరిత్రలో లేదని గతంలోనే ఆ పార్టీ అగ్రనేత అద్వానీ సెలవిచ్చారు. కొత్తగా ఏర్పాటవుతున్న రాష్ట్రానికి పాత రాజధాని ఇవ్వడం అనేది న్యాయసమ్మతం కాదనే విషయం ప్రతిఒక్కరికీ తెలుసు. కాని బీజేపీ కూడా రాజకీయ ప్రయోజనం కోసమే తెలంగాణకు మద్దతునిస్తుంది. సీమాంధ్రలో ఎలాగూ బలంగా లేము కాబట్టి ప్రత్యేకతెలంగాణలోనైనా బలపడాలనేది ఆ పార్టీ ఆశ. వామపక్షాలు చెరో బాట పట్టినా వాటి ప్రభావం పెద్దగా వుండదు కాబట్టి ఆ పార్టీల గురించి అనుకోవాల్సిన పనిలేదు. తెలుగుజాతి ఆత్మగౌరవం నుండి పుట్టిందే తెలుగుదేశంపార్టీ. సమైక్యవాదం ఎన్టీఆర్ నినాదం. అసలు ఆయనున్నప్పుడు తెలంగాణలో నాయకులకు సైతం ప్రత్యేకతెలంగాణ ఆలోచనే లేదు. తెలుగుజాతిని ఏకతాటిపై నడిపిన నాయకుడు ఎన్టీఆర్. ఆయన స్థాపించిన తెలుగుదేశంపార్టీ కూడా ఈరోజు రాష్ట్ర విభజన పాపంలో భాగస్వామ్యం పంచుకోవాల్సివచ్చింది. దీనికి ప్రధానకారణం చంద్రబాబునాయుడు అధికార దాహమే. 2004ఎన్నికలప్పటికే ప్రత్యేకతెలంగాణ వాదం బలంగా వుండింది. ఆ ఎన్నికలలో సమైక్యవాదిగా నిలబడ్డ చంద్రబాబునాయుడు 2009ఎన్నికలొచ్చేసరికి మనసు మార్చుకున్నాడు. ఎక్కడ సీట్లు తగ్గి అధికారం చేతికి రాకుండా పోతుందోననే ఆత్రంతో తెలంగాణలో టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని సమైక్యాంధ్ర ట్రాక్ తప్పాడు. ఆ ఎన్నికలలో అధికారం రాకపోగా కొత్త సమస్యలను కొనితెచ్చుకున్నాడు. తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా లేఖ ఇవ్వడం ద్వారా ఈ పాపంలో తామూ పాలుపంచుకున్నాడు. ఆయన అనుసరించిన రెండుకళ్ల సిద్ధాంతం రాష్ట్రానికి చేటు తెచ్చింది. చేయాల్సిందంతా చేసి ఇప్పుడు తెలుగుజాతి ఆత్మగౌరవయాత్ర అంటూ బస్సెక్కి తిరుగుతున్నాడు.

తెలంగాణ ఇస్తే తమకు అభ్యంతరం లేదన్న వైయస్సార్ కాంగ్రెస్‌కు కూడా విభజనలో భాగముంది. ఈరోజు పూర్తిగా సమైక్యాంధ్రకు మద్దతుగా నిలిచినంత మాత్రాన విభజనలో ఆ పార్టీ ప్రమేయం లేదని చెప్పలేం.

రాష్ట్ర విభజనకు ప్రత్యక్ష కారణమైన రాజకీయశక్తులివి. ఈ ప్రక్రియలో పరోక్షంగా మరికొందరి హస్తాలు కూడా వున్నాయి. వారిలో ఆర్థికశాఖ మంత్రి చిదంబరం ఒకరు. దక్షిణభారత దేశంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలు కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. రెండోది తమిళనాడు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా వుంది కాబట్టి దక్షిణభారతానికొచ్చే సరికి కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కే ప్రాధాన్యతనిస్తూ వస్తుంది. అదే ఆంధ్రప్రదేశ్ రెండుగా చీలిపోతే తమిళనాడు పెద్ద రాష్ట్రమవుతుంది. ఇక కర్ణాటకకు చెందిన కేంద్రమంత్రి వీరప్ప మొయిలీది కూడా ఇదే ఆలోచన. నాల్గవ 25లోక్‌సభ స్థానాలు కలిగిన రాష్ట్రం. ఆంధ్రాను విభజిస్తే కర్నాటక రాష్ట్రం దక్షిణభారతదేశంలో రెండోపెద్ద రాష్ట్రమవుతుంది. కాబట్టి ఆయన కూడా ఆంధ్రాచిచ్చుకు ఓ చేయి వేసాడు. ఇలా అందరూ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను తగలబెట్టడానికి తలా ఒక అగ్గిపుల్ల, కిరోసిన్ అందించారు. కనీసం ఈ మంటలను ఆర్పే ప్రయత్నమన్నా గట్టిగా జరుగుతుందా? అంటే అదీ లేకుండాపోయింది. కేంద్రం మొండివైఖరితో సీమాంధ్రలో ఉద్యమం రోజురోజుకూ ఉధృతమవుతుంది. నెలరోజులకు పైగానే అయ్యింది ఆందోళనలు మొదలయ్యి. 13జిల్లాలలో అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేట్ కార్యకలాపాల స్తంభించిపోయి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుంది. సరే, రాష్ట్రాన్ని విభజిస్తామన్న వాళ్లు సీమాంధ్రకు ఏ రూపంలో న్యాయం చేస్తామనే విషయాన్ని ఇంతవరకు చెప్పలేదు. రాష్ట్రాన్ని ఎలాగూ తగలబెట్టారు. విభజించి తీరుతామంటున్నారు. మరి విభజించేటప్పుడు సీమాంధ్రకు కొత్త రాజధాని ఎక్కడ? దానికి నిధులు ఎంత? ఎలా ఇస్తారు? అభివృద్ధికి ఏం ప్యాకేజీ ఇస్తారు? హైదరాబాద్‌లో వున్న సీమాంధ్రుల పరిస్థితేంటి? నీటి పంపకం, కరెంట్ వాటా ఎలా? అన్న విషయాలపై చొరవచూపి స్పష్టత ఇస్తే ఆందోళనలు కాస్తా చల్లబడవచ్చు.

## విభజన వెనుక ఎవరు?



అడ్డగోలుగా చేసిన విభజనతో ఆంధ్రప్రదేశ్ అట్టుడికిపోతుంటే... కేంద్రంలో యూపిఏ పెద్దలు మాత్రం దున్నపోతు ఈనిందంటే గాటిన కట్టేయమన్న చందంగా వ్యవహరిస్తున్నారు. సీమాంధ్రలో జరుగుతున్న ఆందోళనలను చల్లార్చేమాటలు చెప్పక పోగా దానికి మరింత ఆజ్యం పోస్తున్నారు.

## 'అంతర్'జాతీయం

- పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి భారత్‌లోకి చొరబడడానికి ప్రయత్నించిన 5గురు ఉగ్రవాదులను భారత భద్రతాదళాలు కాల్చి చంపాయి. గత మూడునెలల్లో 23మంది చొరబాటు దారులను భద్రతాదళాలు కాల్చిచంపాయి.
- పాత్రికేయులకు స్వీయక్రమశిక్షణ ఎంతైనా అవసరమని రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ అభిప్రాయపడ్డారు. కేరళ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజ దురాచారాలు, కులవివక్ష, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
- సైనికబలగాలు యుద్ధట్యాంకుల వంటి పరికరాలను సరిహద్దు ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా అమెరికా నుండి సేకరించిన సీ-17 భారీ రవాణా విమానాన్ని 2వ తేదీ ఢిల్లీలోని హిండన్ వైమానిక స్థావరంలో రక్షణశాఖ మంత్రి ఏ.కె.ఆంటోనీ లాంఛనంగా ప్రారంభించారు. 70టన్నుల బరువుగల ఈ విమానం 70టన్నుల బరువును మోస్తుంది. యుద్ధానికి సిద్ధంగా వుండే 150మంది సైనికులను ఎక్కడికంటే అక్కడికి వెంటనే చేర్చగలుగుతుంది. అమెరికా నుండి ఇటువంటివి 10విమానాల కొనుగోలుకు ఒప్పందం జరిగింది. అందులో భాగంగా ఇప్పటికే మూడు విమానాలు వచ్చాయి.
- వైద్యపరీక్షల నిమిత్తం యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ 2వ తేదీ అమెరికా బయలుదేరి వెళ్లారు. ఆమె వెంట కూతురు ప్రియాంకగాంధీ కూడా వున్నారు.
- సిట్టింగ్ లోక్‌సభ సభ్యులు, వివిధ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలలో మూడింట ఒకవంతు మంది నేరారోపణలను ఎదుర్కొంటున్నారని ఏడిఆర్ అనే స్వచ్ఛంద సంస్థ దేశవ్యాప్తంగా చేపట్టిన సర్వేలో వెల్లడైంది.
- భారత్ ఎప్పటినుండో గాలిస్తున్న మాఫియాడాన్ దావూద్‌ఇబ్రహీంను త్వరలో భారత్‌కు తీసుకొచ్చి న్యాయస్థానాల ముందు నిలబెడతామని కేంద్ర హోంశాఖ మంత్రి సుశీల్‌కుమార్ షిండే ధీమా వ్యక్తం చేశారు.
- భారత్‌లో క్యాన్సర్‌వ్యాధి ప్రజారోగ్యానికి పెద్ద సవాల్‌గా మారిన తరుణంలో దానిని ఎదుర్కొనడానికి కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా చికిత్సా కేంద్రాల ఏర్పాటుకు 4600కోట్లతో పథకాన్ని రూపొందించింది. ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన 3వ తేదీ జరిగిన క్యాబినెట్ కమిటీ దీనిని ఆమోదించింది.
- ఢిల్లీలో జరిగిన పారామెడికల్ విద్యార్థిని సామూహిక అత్యాచారం కేసుపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తన విచారణను పూర్తి చేసింది. ఈ నెల 10వ తేదీన ఈ కేసులో తీర్పునివ్వనున్నారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- అధికారమిస్తే ఆర్నెలల్లో పరిష్కరిస్తా... - తెలంగాణపై చంద్రబాబు.
వ్యాఖ్య :- **ఈ తిప్పలన్నీ అధికారం కోసమేనన్నమాట.**

వార్త :- రాష్ట్రంలో పరిస్థితులకు చంద్రబాబే కారణం. - మంత్రి కన్నా.
వ్యాఖ్య :- **ఉరిమురిమి మంగళంమీద పడ్డం అంటే ఇదే!**

వార్త :- కిరణ్ అండతోనే అశోక్‌బాబు రెచ్చిపోతున్నారు. - మంద కృష్ణ
వ్యాఖ్య :- **మరి మీరు రెచ్చిపోవడం వెనుక ఎవరున్నారో...?**

వార్త :- ముందస్తు ప్రసక్తే లేదు. - కేంద్రమంత్రి ఆజాద్!
వ్యాఖ్య :- **అధికారాన్ని తొందరగా వదులుకోలేకనా?**

వార్త :- వైద్యపరీక్షల కోసం మళ్లీ అమెరికాకు సోనియా.
వ్యాఖ్య :- **ఆమె అక్కడే కొన్నేళ్లు పాటూ ఉండిపోతే మన రాష్ట్రమన్నా ప్రశాంతంగా వుంటుంది.**

వార్త :- సీమాంధ్ర పార్టీ ఏర్పడుతుంది. - ఎంపీ రాయపాటి.
వ్యాఖ్య :- **మళ్లీ కాంగ్రెస్‌లో విలీనం కావడానికా?**

వార్త :- రామమందిర నిర్మాణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి. - విహెచ్‌పి సంరక్షకుడు అశోక్‌సింఘాల్.
వ్యాఖ్య :- **బీజేపీకి పూర్తి మెజార్టీ వచ్చినా ఆ పని చేయలేదు.**

వార్త :- న్యాయవాదుల్లో సేవాభావం లోపిస్తుంది. - కేంద్రమంత్రి కపిల్‌సిబల్.
వ్యాఖ్య :- **వాళ్లూ రాజకీయ నాయకుల్లాగా అయిపోతున్నారేమో?**

వార్త :- గుజరాత్ ఘటనలు దురదృష్టకరం. - రాజ్‌నాథ్‌సింగ్.
వ్యాఖ్య :- **చాలాకాలానికి తెలుసుకున్నారా?**

వార్త :- ఫైళ్లు దొరక్కపోతే సిబిఐ దర్యాప్తు. - బొగ్గు దస్త్రాలపై పార్లమెంట్‌లో ప్రధాని.
వ్యాఖ్య :- **సిబిఐ దర్యాప్తు జరిగాక వచ్చే ఫలితమేంటో అందరికీ తెలుసులే...**

వార్త :- సీమాంధ్రుల ఆస్తులకు అండగా వుంటాం. - కిషన్‌రెడ్డి.
వ్యాఖ్య :- **లాగేసుకుని కాపాడుతారన్నమాట.**

వార్త :- అగ్గిపెట్టి ఇచ్చి చలికాచుకుంటున్న కాంగ్రెస్. - షర్మిల.
వ్యాఖ్య :- **లేకపోతే ఓట్లు వూరకే వస్తాయా!**

వార్త :- స్తంభించిన సచివాలయం. - సమ్మెలో ఉద్యోగులు.
వ్యాఖ్య :- **సమ్మె లేకున్నా అక్కడ పనులెప్పుడు చేసారుగనుక...**

PDF Compressor Free Version






AN ULTIMATE VENUE TO CELEBRATE HAPPY EVENT



వినాయకచవితి శుభాకాంక్షలతో

వెడ్డింగ్స్

రిసెప్షన్స్

బర్త్‌డేస్

సెమినార్స్

ఫ్యామిలీ ఫంక్షన్స్

కాన్ఫరెన్సెస్

కాక్టెయిల్ పార్టీస్

వేడుక వైభవానికి ప్రతీక

# శిల్పకళా వేదిక



మాదాపూర్, హైదరాబాద్ - 81. ఫోన్: 23112704/05/06/07. మొబైల్: 92462 93943.

www.shilpakalavedika.com

PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు

## సమైక్య ఉద్యమంపై.. వ్యూహరచన సదస్సు

రాజకీయాలకతీతంగా జిల్లాలో సమైక్యాంధ్ర ఉద్యమాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనేది చర్చించేందుకై ఈ నెల 11వ తేదీన నెల్లూరు విఆర్ కళాశాలలో జిల్లాలోని అన్ని రాజకీయ పక్షాలు, అన్ని కార్మిక, ఉద్యోగ, వ్యాపార, కర్షక, విద్యార్థి, వృత్తుల సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి చొరవ తీసుకుని ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. అన్ని రాజకీయపక్షాల నాయకులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. అలాగే ఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులను కూడా ఆహ్వానించారు. రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు ఒకేతాటిపైకి వచ్చి ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహించాలనే రీతిలో వ్యూహరచన చేసేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా బి.రాజశేఖర్



నెల్లూరుజిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బి.రాజశేఖర్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వాలు అమలుచేసే పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే నిమిత్తం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. ఈ నేపథ్యంలో నెల్లూరుజిల్లాకు గతంలో ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసిన రాజశేఖర్‌నే స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడం జరిగింది. నెలకోసారి ఆయన జిల్లాకు రావాల్సి వుంటుంది.



సమైక్యాంధ్రకు మద్దతుగా ఈ నెల 3వ తేదీన నెల్లూరులో నగరపాలక సంస్థ ఉద్యోగులు నిర్వహించిన భారీప్రదర్శనలో డ్రమ్ము వాయిస్తున్న నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, పక్కన కమీషనర్ శ్యాంసన్, ఆనం విజయకుమార్‌రెడ్డి, చాట్ల నరసింహారావు, పెండి సురేష్ తదితరులు

## రెగ్యులర్ డిఎంహెచ్‌ఓగా... డాక్టర్ సుధాకర్



జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఇన్‌ఛార్జ్ అధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్ జి.సుధాకర్‌ను రెగ్యులర్ వైద్యాధికారిగా నియమిస్తూ వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీచేసారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిగా డాక్టర్ మాశిలామణి పదవీ విరమణ చేసాక సుధాకర్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు పూర్తిస్థాయి డిఎం అండ్ హెచ్‌ఓ అయ్యారు.

## ముమ్మరంగా తనిఖీలు

నగరంలో చైన్‌స్నాచింగ్‌లు, బైక్‌ల చోరీలు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసారు. విలాసాలకు అలవాటుపడిన యువకులు, విద్యార్థులే ఎక్కువగా చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతుండడంతో పోలీసులు ఎక్కువగా వారిపైనే దృష్టిపెట్టారు. ఎస్పీ బివిఎస్ రామకృష్ణ ఆదేశాలతో సీసీఎస్ పోలీసులు నేరాల అదుపుకు గట్టిప్రయత్నమే చేస్తున్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌కు 30మంది సిబ్బందిని తాత్కాలికంగా నియమించారు. కీలకమైన ప్రాంతాలలో పోలీసులు రోడ్లపైనే బైక్‌లలో వెళుతున్న యువకులను ఆపి తనిఖీ చేస్తున్నారు. ప్రస్తుతం నగరమంతా కూడా ముమ్మరంగా తనిఖీలు జరుగుతున్నాయి.

## రాజీవ్ విద్యామిషన్ భారీర్యాలీ



సమైక్యాంధ్రకు మద్దతుగా రాజీవ్ విద్యామిషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ జరిగింది. ఆర్వీఎంలోని అన్ని విభాగాల అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. విద్యాశాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ విఆర్‌సి సెంటర్ వరకు సాగి అక్కడ మానవహారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డిఇఓ రామలింగం మాట్లాడుతూ రాష్ట్రం విడిపోతే తాగు, సాగునీటి కష్టాలు తప్పవన్నారు. అనంతరం అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అక్కడ రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ విద్యామిషన్ పి.ఓ కోదండరామిరెడ్డి, ఆర్వీఎం సెక్టోరియల్ అధికారులు సిఎంఓ రవిప్రకాష్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ జయరామనాయుడు, ఏఎంఓ బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ వితరణ



నెల్లూరు ట్రంకురోడ్డులోని కెనరా బ్యాంకు శాఖ వారు దర్గామిట్టలోగల విశ్వభారతి అంధుల పాఠశాలకు రిఫ్రిజిరేటర్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కెనరా బ్యాంక్ రీజియన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏ.జయకుమార్, బ్రాంచ్ సీనియర్ మేనేజర్ జి.మగేశ్వరరావు, విశ్వభారతి అంధుల పాఠశాల నిర్వాహకురాలు రోశమ్మ పాల్గొన్నారు.

## 'తుఫాన్' పోస్టర్లు దగ్ధం



సమైక్యాంధ్ర విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో 2వ తేదీ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌తేజ నటించిన 'తుఫాన్' సినిమా వాల్‌పోస్టర్లను నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో దగ్ధం చేసారు. కేంద్రమంత్రి చిరంజీవి సమైక్యాంధ్రకు మద్దతు తెలపకుండా కాంగ్రెస్ అధిష్టానం తొత్తులా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా ఆయన తనయుడు నటించిన సినిమా వాల్‌పోస్టర్లను తగలబెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకుడు కె.తిరుమలనాయుడు మాట్లాడుతూ తెలుగుజాతి వలనే తెలుగుసినీ పరిశ్రమలో అగ్ర హీరోగా ఎదిగిన చిరంజీవి అదే తెలుగుజాతిని మరచిపోవడం దుర్మార్గమన్నారు. సమైక్యాంధ్రకు మద్దతు తెలపకపోతే వారి కుటుంబసభ్యులకు చెందిన ప్రతి సినిమాను అడ్డుకుంటామన్నారు. ఈ నెల 6వ తేదీలోపు చిరంజీవి సమైక్యాంధ్రకు మద్దతు తెలపకపోతే ఆరోజు విడుదలవుతున్న 'తుఫాన్' సినిమాను అడ్డుకుంటామని, బాక్సులను తగలబెట్టేందుకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. డిస్ట్రిబ్యూటర్‌లు కూడా తుఫాన్ సినిమాను అడ్డుకుని ఉద్యమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎస్.కె. అమ్మాజ్, శ్రావణ్, ప్రభాకర్‌రెడ్డి, దత్తాత్రేయ, అఖిల్, హాజిర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలైనా అర్పిస్తాం... రాష్ట్రాన్ని ముక్కలు కానియ్యం



ప్రాణాలైనా అర్పించి రాష్ట్రాన్ని ముక్కలు కానీయమంటూ రెవెన్యూ ఉద్యోగులు కదం తొక్కారు. స్వార్థ రాజకీయాల కోసం తెలుగు వారిని రెండు ముక్కలుగా చీల్చడం సరికాదంటూ ముందుకు కదిలారు. సమైక్య రాష్ట్ర పోరాట సమితి పిలుపుమేరకు నెల్లూరుజిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులంతా సోమవారం కస్తూర్బా కళాక్షేత్రం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కెవిఆర్ పెట్రోల్‌బంకు, ఆర్టీసీ బస్టాండు, మద్రాసుబస్టాండు, విఆర్‌సిసెంటర్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. విఆర్‌సి సెంటర్‌లో మానవహారం నిర్వహించి కొందరు ఉరితాళ్ళు వేసుకుని వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ వద్ద రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏజేసీ పెంచలరెడ్డి, డిఆర్‌ఓ రామిరెడ్డి, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ షఫీమాలిక్, కార్యదర్శి కాయల సతీష్‌కుమార్, హిజ్రాలసంఘం నాయకురాలు అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలే మంచివి

**- జేవివి జిల్లా అధ్యక్షుడు గౌస్‌బాషా**

వినాయకుని విగ్రహాల్లో రంగుల వాడకాన్ని ఆపేద్దామని మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాల్ని ఏర్పాటుచేసుకుని ఈనెలలో వచ్చే వినాయకచవితి పండుగను కులమతాలకు అతీతంగా అందరం ఆనందంగా జరుపుకుందామని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గౌస్‌బాషా పేర్కొన్నారు. గతంలో ఎన్నో మంచి ప్రయోజనాల్ని ఆశించి మనపూర్వీకులు మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలు ఏర్పాటుచేసేవారని రానురాను అందం, ఆకర్షణ కోసం రసాయనాలు వాడి ఈ భూమికే కొత్త కష్టాల్ని తెచ్చిపెడుతున్నారన్నారు. రకరకాల కారణాలతో కాలుష్యం పెరిగిపోయి, భూగోళం వేడెక్కి పర్యావరణం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తంచేసారు.

## సమైక్యచవితి



వినాయకచవితికి సమైక్య ఆందోళన ప్రభావం తగులుతోంది. సమైక్య ఉద్యమ మూలంగా ప్రజలలో వినాయక చవితి సందడి తగ్గింది. నెలరోజులుగా ఎవరికీ వ్యాపారాలు లేవు. ఉద్యోగులకు జీతాలు లేవు. దాదాపు అన్ని కుటుంబాలలోనూ ఆర్థికసమస్యలున్నాయి. దీంతో పండుగను సంతోషంగా జరుపుకునే పరిస్థితి లేకుండా పోయింది. నెల్లూరులో వివిధ సెంటర్‌లలో భారీగా గణేశుడి విగ్రహాలను ప్రతిష్టించి ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. ఈసారి చందాలు అంతంత మాత్రంగా రావడంతో నిర్వాహకులలో నిరుత్సాహం అలుముకుంది.

## కన్నుగప్పి ఖైదీ జంప్

పోలీసుల కళ్లు గప్పి ఓ జీవితఖైదీ పరారైన సంఘటన 3వ తేదీ నెల్లూరులో చోటుచేసుకుంది. నెల్లూరు కోటమిట్టకు చెందిన పులి శ్రీనివాసులు(42) 2010లో కరెంట్‌ఆఫీసు సెంటర్‌లో జరిగిన రావి శ్రీధర్ హత్యకేసులో ఏ-3 ముద్దాయి. అతనిపై నేరం ఋజువు కావడంతో 2012 డిసెంబర్ 29న జిల్లా కోర్టు అతనికి జీవితఖైదు విధిస్తూ తీర్పు చెప్పింది. అప్పటినుండి అతడు నెల్లూరు కేంద్రకారాగారంలో వుంటున్నాడు. ఆగష్టు 27న పొత్తికొడుపులో నొప్పిగా వుందని జైలు అధికారులను, వైద్యులను నమ్మించాడు. జైలు సిబ్బంది అతడిని ప్రభుత్వాసుపత్రిలోని ఖైదీల వార్డులో వుంచి వైద్యమందించసాగారు. అయితే ఆ వార్డుకు బందోబస్తు గట్టిగా వుండడంతో అక్కడినుండి పారిపోవడం కష్టమనుకున్న శ్రీనివాసులు మరోఎత్తుగడ వేసాడు. నొప్పి తీవ్రమైనట్లు నటించాడు. దాంతో అతనిని ఐసియుకు మార్చారు. అక్కడకూడా అతని చేతికి సంకెళ్లు వేసి వున్నారు. 3వతేదీ ఉదయం తాను బాత్రూంకు వెళ్లాలని కాపలాగా వున్న మధు, సురేంద్రనాథ్‌లను కోరాడు. వాళ్లు అతడిని చేతులకు వున్న సంకెళ్లు తీసేసి బాత్రూంకు కొంచెం దూరంగా నిలబడ్డారు. కాని శ్రీనివాసులు మరో మార్గంగుండా వారి కళ్లుగప్పి పరారయ్యాడు. వెంటనే విషయం పసిగట్టిన సిబ్బంది చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకుండా పోయింది.



ఈ నెల 2వ తేదీన దివంగత మహానేత వైయస్.రాజశేఖరరెడ్డి 4వ వర్ధంతిని పురస్కరించుకుని నెల్లూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పి.అనిల్‌కుమార్‌యాదవ్, పి.రూప్‌కుమార్‌యాదవ్ తదితరులు.

# క్షయాసుపత్రికి సెలవు

- దాదాపు 60ఏళ్ల సేవలకు ముగింపు
- ప్రభుత్వ ఆదేశాలు జారీ

అరవై సంవత్సరాలకు పైగా నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలోని వేలమందికి వైద్యసేవలు అందించిన క్షయ ఆసుపత్రి పెద్దాసుపత్రి ఆవరణంలోకి తరలిపోనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తరలింపు నిధుల కోసం ప్రిన్సిపల్ సెక్రటరీకి జిల్లా అధికారులు నివేదిక పంపారు. ప్రస్తుతం నెల్లూరు నగరం పొదలకూరురోడ్డుకు తూర్పు వైపున 25ఎకరాల స్థలంలో క్షయ ఆసుపత్రి ఉంది. ఈ స్థలంలో అన్ని ప్రభుత్వ ప్రధానశాఖలు నిర్మించాలని అధికారులు తీర్మానించారు. ఇప్పటికీ టిబి ఆసుపత్రి ప్రాంగణంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయం, విద్యుత్ ఉపకేంద్రం, నీటియాజమాన్య సంస్థ ఏర్పాటు చేసివున్నారు. కొత్తగా ఇక్కడ జిల్లా కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ ప్రధానశాఖల కార్యాలయాలు నిర్మించాలని నిర్ణయించారు.

ఈ క్రమంలో క్షయ ఆసుపత్రిని ఇక్కడి నుండి వేరే చోటికి తరలించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి పెద్దాసుపత్రిలో క్షయ ఆసుపత్రిని నిర్మించాలని కార్యాచరణ రూపొందిస్తున్నారు. తొలుత క్షయ ఆసుపత్రిని ఎక్కడకు తరలించాలని సందిగ్ధంలో జిల్లాలోని పలుప్రదేశాలను పరిశీలించారు. చివరకు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణంలోనే నిర్మించాలని తీర్మానించారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపారు. 264పడకల క్షయ ఆసుపత్రిని 50పడకలకు కుదించారు. ఆధునిక వైద్యం అందుబాటులోకి రావడంతో వ్యాధినియంత్రణను రోగి నివాసంలోనే చేసుకునే వీలుగా ప్రస్తుతం చర్యలు చేపట్టారు. ఇందుకోసమే 50పడకలకు కుదించినట్లు చెప్తున్నారు. పెద్దాసుపత్రిలో నిర్మించనున్న ఈ ఆసుపత్రి నిర్మాణానికి దాదాపు కోటిరూపాయలు అంచనాలతో ప్రిన్సిపల్ సెక్రటరీలకు నివేదికలు పంపారు. క్షయ ఆసుపత్రి ప్రాంగణం త్వరలో ప్రభుత్వ కార్యాలయాల సమూహానికి నెలవుగా మారనుంది.

# చందాల దందాలకు పాల్పడితే చీరేస్తాం...

## నెల్లూరు జిల్లా ఎస్పీ రామకృష్ణ



వినాయకచవితి చందాలపేరుతో బలవంతపు వసూళ్ళకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నెల్లూరుజిల్లా ఎస్పీ బివియస్ రామకృష్ణ హెచ్చరించారు. నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో సోమవారం గణేష్‌ఉత్సవకమిటి మెంబర్లతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ప్రజలు ఇష్టానుసారంగా ఇచ్చిన మేరకు చందాలు తీసుకోవాలన్నారు. బలవంతపు వసూళ్ళ విషయాన్ని సమీప పోలీస్‌స్టేషన్‌లలో తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. విగ్రహాలను రోడ్లపై కాకుండా ప్రైవేటు, ఖాళీస్థలాల్లో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైక్‌సెట్లు, టేప్ రికార్డర్‌లను పూజాసమయాల్లో మాత్రమే వినియోగించాలన్నారు. అశ్లీల కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను రాత్రి 10గంటలలోపే పూర్తి చేయాలన్నారు. ఉత్సవ కమిటీసభ్యుల పేర్లను సంబంధిత డిఎస్పీకి అందజేయాలన్నారు. ఆ జాబితాలో రౌడీషీటర్లు ఉంటే అనుమతించబోమన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీలు పి.వెంకటనాథ్‌రెడ్డి, బాలవెంకటేశ్వరరావు, సిఐలు మద్దిశ్రీనివాసులు, ఎస్.కోటారెడ్డి, కెవి.రత్నం, జి.రామారావు, ఎస్‌వి రాజశేఖర్‌రెడ్డి, జి.మంగారావు పాల్గొన్నారు.

ఖజానాలు ఖాళీ


# కార్పొరేషన్‌కు 2కోట్లు నష్టం



కేంద్ర ప్రభుత్వం తెలంగాణా విభజనను గతనెల 30వతేది ప్రకటించిన తర్వాత మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు ఆగష్టు నెల 12తేది నుంచి సమ్మెకు దిగడంతో నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు అన్ని మునిసిపాలిటీలు భారీగా నష్టపోయాయి.... మునిసిపల్ ఉద్యోగుల సమ్మెతో రెవెన్యూ వసూళ్ళు నిలిచిపోవడంతో దాదాపు రెండుకోట్లు రూపాయల పైగా ఇంటి, కొళాయి, డ్రైనేజీ పన్నుల వసూళ్ళు ఆగిపోయాయి. వీటితో పాటు టౌన్‌ప్లానింగ్ విభాగంలో లక్షల రూపాయలు మేర వసూళ్ళు ఆగిపోయాయి. నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు గూడూరు కావలి, వెంకటగిరి, నాయుడు పేట, సూళ్ళూరు పేట ప్రాంతాల్లో కూడా రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ నుంచి వచ్చే ఆదాయం లక్షల్లో నిలిచిపోవడంతో, ఉద్యోగుల సమ్మెతో మునిసిపాలిటీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. తెలంగాణ విభజనకు నిరసనగా ఉద్యోగులు సమ్మెకు దిగడంతో నెల్లూరు కార్పొరేషన్ ఆదాయం కోట్లరూపాయల్లో నష్టపోతే, మునిసిపాలిటీలు లక్షల్లో ఆదాయాన్ని కోల్పోయాయి. దీంతో అత్యవసర విభాగాల నిర్వహణ పారిశుద్ధ్యం సిబ్బంది జీతాలు అందించలేని పరిస్థితి ఎదురైంది. కేంద్ర ప్రభుత్వం నుంచి సమైక్య రాష్ట్ర ప్రకటన వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదనే పట్టుదలతో రోజు రోజుకు సమైక్య ఉద్యమం తీవ్రతను పెంచుతున్నారు.

# సమైక్యమే ఆనం బ్రాండ్

- వివేకా




సమైక్యవాదానికి తమ కుటుంబం కట్టుబడి వుందని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి పేర్కొన్నారు. 1972లో జైఆంధ్ర ఉద్యమంలో కూడా ప్రాణాలకు ఎదురొడ్డి సమైక్యాంధ్రకు అండగా నిలిచింది తమ కుటుంబమేనని అన్నారు. 2వ తేదీ నెల్లూరులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేము కాంగ్రెస్ నాయకులం, ఎప్పటికీ కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం. రాష్ట్రంలో కొత్తపార్టీ పుట్టుకొచ్చినా మేం కాంగ్రెస్‌ను వదిలేది లేదు. కాంగ్రెస్‌లోనే వుంటూ సమైక్యాంధ్ర కోసం పోరాడుతామని చెప్పారు. ప్రజలందరూ కూడా రాజకీయాలకతీతంగా సమైక్యాంధ్ర కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని విభజించమంటూ కేంద్రానికి లేఖ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు తగుదునమ్మా అంటూ ఆత్మగౌరవయాత్ర అంటూ రోడ్ల వెంట పడడం శోచనీయమని, అయనది ఆత్మవంచన యాత్ర అని వివేకా విమర్శించారు. చంద్రబాబుకు ఏ మాత్రం సిగ్గూశరం వున్నా విభజనపై కేంద్రానికి ఇచ్చిన లేఖను వెనక్కు తీసుకుని ఆపై ఆత్మగౌరవయాత్ర చేయాలన్నారు. మొన్న విభజించమని, నిన్న సమన్యాయమని, నేడు సమైక్యమంటూ వైయస్సార్ కాంగ్రెస్ గంటకోమాట, రోజుకో బాట మారుస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, బర్నాబాసు, వాల్మీటి సుధాకర్‌రెడ్డి, ముజీర్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ మండిన పెట్రోల్

ఏమీ కొనలేని తినలేని పరిస్థితిలో మధ్య తరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మరోబాంబు పేల్చింది. వెంటవెంటనే మళ్ళీ పెట్రోలు, డీజిలు ధరలను పెంచేసింది. గత నెల 31న అర్ధరాత్రి నుంచి ఈ కొత్త రేట్లు అమల్లోకి వచ్చేశాయి. ఈ ధరల పెంపువల్ల నెల్లూరుజిల్లా ప్రజల నెత్తిన రోజుకు 8లక్షలు అదనపు భారం పడింది. ఇది నెలకు 2.40కోట్లు. నెల్లూరు నగరంలో పెట్రోలు ధర అన్ని పన్నులతో కలిపి 80.65లుకు చేరుకుంది. డిసెంబర్ నెలాఖరులోగా లీటరు పెట్రోలు వంద రూపాయలు అయినా ఆశ్చర్యపోవలసిన విషయం కాదు. అదేవిధంగా డీజిల్‌ధర ప్రస్తుతం 57.31కు చేరుకుంది. రూపాయి విలువ పతనంతో ధరలు పెంచినట్లు ప్రభుత్వం చెబుతోంది. నెల్లూరు జిల్లాలో మొత్తం 179పెట్రోలు బంకులున్నాయి. నెలకు 4,500లీటర్లు పెట్రోలు సగటున వినియోగమవుతోంది. డీజిల్ నెలకు 27,500కిలోలీటర్లు సగటున రోజుకు మూడులక్షల లీటర్లు పెట్రోలుపై పన్నులతో సహా 3వరకూ, డీజిల్‌పై 1.13వరకు పెరిగాయి. ఈ ధరల పెంపు రవాణా చార్జీలపై పడడంతో నిత్యావసర ధరలు అనూహ్యంగా పెరిగే అవకాశం వుంది.

# సమైక్యాంధ్రకు కట్టుబడి పోరాడుతా

## సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సమైక్యాంధ్రకు కట్టుబడి పోరాడుతానని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విభజనను నిరసిస్తూ నెల్లూరు కోర్టు ఆవరణంలో న్యాయవాదులు చేస్తున్న రిలేదీక్షల శిబిరానికి వచ్చిన సోమిరెడ్డిని లాయర్లు నిలదీశారు. తెలుగుదేశం విధానం ఏమిటో చెప్పాలని కోరారు. పార్టీ అధినేత సమైక్యాంధ్రకు కట్టుబడ్డారా అంటూ ప్రశ్నించారు. సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన నిందితుల్లో తెలుగుదేశంపార్టీది ఎ6 స్థానమన్నారు. ఎ1 నుంచి ఎ5వారు కాంగ్రెస్, తెరాస, వైకాపా తదితర పార్టీలున్నాయన్నారు. రాహుల్ కోసం రాష్ట్ర విభజన నిర్ణయాన్ని సోనియా తక్షణం విరమించుకోవాలన్నారు. ఈ దీక్షాశిబిరంలో లాయర్లు కె.అశోక్‌కుమార్, కె.శ్రీధర్, కెఎల్‌నారాయణ, సాయికుమార్, పి.హరిబాబు, చైతన్య, కె.విద్యాధర్, రామకృష్ణలు ఉన్నారు.

# సోమశిల... జలకళ

జిల్లా రైతాంగానికి కల్పతరువైన సోమశిల రిజర్వాయర్ జలకళను సంతరించుకుంటుంది. ఎగువప్రాంతాలలో కురిసిన వర్షాలు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి వదిలిన కృష్ణా జలాల ప్రవాహం వల్ల సోమశిల నీటి సామర్థ్యం 21టీఎంసీలు దాటింది. జూలైలో 7.4టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌కు చేరింది. గత నెలలో కురిసిన వర్షాలు, కృష్ణా జలాల మూలంగా ఈ మాత్రం నీళ్లు వచ్చి చేరాయి.

సోమశిలలో నీటినిల్వపై జిల్లాలో రైతులు గంపెడాశలు పెట్టుకుని వున్నారు. పెన్నా ఆయకట్టులో సోమశిల నీళ్ళ వదిలితే మళ్ళీ నాట్లు వేయడానికి రైతులు సిద్ధంగా వున్నారు. ఎగువ నుండి వచ్చే ప్రవాహం ఇంకొద్ది కాలం ఇలాగే సాగితే సోమశిలలో నీటి నిల్వలు ఇంకా పెరిగే అవకాశముంది.



PDF Compressor Free Version



కదంబం

## అమ్మ గుండె చీలితే

శింగరాజు శ్రీనివాసకుమార్
నెల్లూరు. 9849903618.



నేలకు హద్దులు దిద్దిన భాష
నేడు కొత్తగా ఏసలను
ఎక్కిరించడం నేర్చుకుంది
కలిసి వుంటామని బాసలు చేసిన
తరాలు తరలిపోగా
వారసులు వాటాల కోసం
కత్తులు దూస్తున్నారు
తల్లిని చంపితే పెన్ని పుడుతుందని
భ్రమ పడుతున్నారు
తల్లి తల తుంచడానికి
తయారైన పరశురాములు
ముందుగా నోరు నొక్కేశారు
ముద్దుగా నేర్పిన తల్లి పాటలు
పాడొద్దని శాసించారు
త్యాగధనుల పొదివిపట్టుకున్న
అమ్మ చేతులను తలోవైపు లాగుతున్నారు
తల్లిగుండెపై గుడి కట్టుకున్న అమరజీవులు
నేలబడి ముక్కలైనారు
అన్నదమ్ముల్లో ఎవరు గెలిచినా
చీలేది అమ్మగుండే
నీటికాడ, నోటుకాడ, పొత్తు కుదరక
చావొచ్చేది నిజమే.

## దేశంలో ప్రతిఒక్కరూ కోటీశ్వరులే!

గల్పిక

రోబోట్ పరిపాలనా విధానం నచ్చి, యూపిఏ సర్కార్ సాధించిన లక్షలకోట్ల రూపాయల కుంభ కోణాలు మెచ్చి దేశప్రజలు ప్రధానిగా మన్మోహన్ సింగ్‌నే మరోరెండు పర్యాయాలు ఎన్నుకున్నారను కోండి... పదేళ్ల తర్వాత మన దేశ పరిస్థితేంటి? మన రూపాయి విలువ ఏంటి?

★★★★★

అది 2023... న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా ఎత్తిపోవడంతో కిరణ్ కుమార్‌రెడ్డి రాష్ట్ర రాజకీయాలలో నుండి జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించి సోనియా ఆశీస్సులతో రాజ్యసభ సభ్యుడయ్యాడు. పార్లమెంట్ సమావేశాలలో పాల్గొనడానికి ఆయన అప్పుడే ఎయిర్‌పోర్టులో దిగారు. బయటకొచ్చి ఆటోను కేకేసాడు. ఆటోవాలా వచ్చి ఆగాడు. పార్లమెంటుదాకా పోవాలి... ఎంత తీసుకుంటావ్ అని కిరణ్ అడిగాడు. లక్ష రూపాయలవుతుందని ఆటోవాలా చెప్పాడు. మరీ అంత రేటా... ఓ పదివేలు తగ్గించుకోకూడదా అని కిరణ్ బేర మాడాడు. అందుకు ఆటోవాలా... భలే వాళ్లార్... మీరు లక్ష ఇచ్చినా ఇందులో మాకు మిగిలేదేమీ వుండదు. డీజిల్‌కే 50వేల రూపాయలు పోతుంది. ఇతర టాక్స్‌లు, లంచాలు పోతే మాకు రోజుకు 10లక్షలు కూడా మిగలవు. ఈ 10లక్షలతో ఒక పూట తిండి గడవడం కూడా కష్టమే అని చెప్పాడు. ఈ సోదంతా నాకెందుకులే పోనీయ్ అని కిరణ్ చెప్పాడు. ఆటోవాలా పోనిచ్చాడు. పార్లమెంటు వద్ద ఆగాక కిరణ్ దిగి అతనికి లక్షరూపాయల నోటిచ్చాడు. అప్పటికింకా పార్లమెంటు సమా వేశానికి టైం కాకపోవడంతో దగ్గర్లోనే వున్న టిఫిన్ హోటల్‌కెళ్లాడు. అక్కడ నాలుగురోటీలు కుర్మా తిన్నాడు. కాఫీ తాగాడు. సర్వర్ బిల్లు తెచ్చిచ్చాడు. బిల్లు... 45వేల రూపాయలైంది. కిరణ్ అది చూసి ఆశ్చర్యంగా... ఇక్కడ టిఫిన్ ఇంత చీపా... అని అడిగాడు. దానికి సర్వర్... ఇది జనతా హోటల్ సార్, టిఫిన్ మీద ప్రభుత్వ సబ్సిడీ వుంటుందని చెప్పాడు. కిరణ్‌కుమార్‌రెడ్డి అక్కడనుండి నడుచుకుంటూ పార్లమెంటుకు పోయాడు. పార్లమెంట్ సమావేశం మొదలైంది. అధ్యక్షస్థానంలో జ్యోతిరాదిత్య సింధియా వున్నారు. ఆయన సభను ప్రారంభించారు. ప్రతి పక్షనేత నరేంద్రమోడీ లేచి... అధ్యక్షా... మన్మో హన్‌సింగ్ గారి నాయకత్వంలో దేశ ఆర్థికవ్యవస్థ దారుణంగా తయారైంది. మన రూపాయి విలువ అసలు కనిపించడం లేదు. 20ఏళ్ల క్రితం లక్షరూపాయలు ఖర్చుపెడితే ఒక చిన్న కారు వచ్చేది. కాని ఈరోజు స్కూల్‌కు వెళ్లే పిల్లోడికి చాక్లెట్లు కొనుక్కోమని పాకెట్ మనీ క్రింద లక్ష రూపాయలు ఇవ్వాల్సివస్తుంది. ఇది మన్మోహన్ సింగ్ సర్కార్ నిర్వాకమే అని విమర్శించాడు. అప్పుడు ఆర్థికశాఖ మంత్రి చిదంబరం లేచి... అధ్యక్షా, చిన్నపిల్లాడు కూడా చాక్లెట్లు కొనుక్కో వడానికి లక్షరూపాయలు ఖర్చు చేయగలిగే స్థాయికి మన దేశం వెళ్లిందంటే అందుకు మనమంతా గర్వపడాలి. 20ఏళ్ల క్రితం చిన్న పిల్లలకు కొనుక్కోవడానికి రూపాయి కూడా ఇచ్చే వాళ్లం కాదు. కాని ఈరోజు లక్షరూపాయలు ఇస్తున్నామంటే ప్రజల ఆర్థిక స్థోమత ఎంతగా పెరిగిందో అర్థం చేసుకోవాల్సిందిగా మోడీ గారిని కోరుతున్నానంటూ కూర్చున్నాడు. ప్రధాని మన్మోహన్‌సింగ్ లేచి... ఈ దేశంలో ప్రతిపౌరు డిని కోటీశ్వరుడిని చేస్తామని పదేళ్లక్రితం చెప్పాం. మేం చెప్పినట్లే ఈరోజు ప్రతిపౌరుడు కోటీశ్వ రుడయ్యాడు అని చెప్పాడు. వెంటనే మరో ప్రతి పక్షనేత సీతారాం ఏచూరి లేచి... కోటికి విలువ లేకుండా కోటీశ్వరులైే ఏం లాభం... మార్కెట్ లోకి పోతే కోటి రూపాయలకు ఒక నెలకు సరి పడా సరుకులు కూడా రావడంలేదని విమర్శిం చాడు. ఇలా వాదోపవాదాలు ముగిసిన అనం తరం ప్రభుత్వం తరపున ఒక బిల్లు తెచ్చారు. అది నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు, ధన వంతులను వర్గీకరించే బిల్లు. వార్షికాదాయం వందకోట్లు లోపు కలవారిని నిరుపేదలుగా, వంద కోట్ల నుండి 500కోట్ల మధ్యగల వారిని మధ్యతరగతి ప్రజలుగా, 500కోట్ల పైన ఆదాయంగల వారిని ధనికవర్గంగా పరిగణిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదించారు. బిల్లు ఆమోదం పొందిన వెంటనే నరేంద్రమోడీ లేచి... అధ్యక్షా, పెట్రోల్ ధరలను మళ్లీ పెంచే ఆలోచనలో ప్రభుత్వమున్నట్లుంది... ఎంత భారం మోపబోతున్నారని నిలదీసాడు. పెట్రో లియం మంత్రి సచిన్‌పైలట్ లేచి... అధ్యక్షా... పెట్రోల్‌ధరలను పెద్దగా పెంచడం లేదు. లీటర్ మీద ఓ ఐదారువేలు పెరగవచ్చునంతే అని చెప్పాడు. ఆరోజుకు పార్లమెంటు సమావేశం ముగిసింది. మన్మోహన్‌సింగ్ నేరుగా టెన్‌జన పథ్‌కు చేరుకున్నాడు. వృద్ధాప్యం కారణంగా సోనియాగాంధీ ఓ గదికే పరిమితమై వుంది. రాహుల్‌గాంధీ పార్టీ వ్యవహారాలు చూస్తున్నాడు. మన్మోహన్‌వెళ్లి సోనియాకు ఎదురుగా నిలుచు న్నాడు. సోనియా వుండి... దేశ ఆర్థిక పరిస్థితి ఎలా వుందని అడిగింది. చాలాబాగుంది మేడమ్... చిన్నపిల్లల జేబుల్లో కూడా లక్షల రూపాయలుంటున్నాయి. ప్రతి ఒక్క కుటుంబం కోట్లకు పడగలెత్తిందని చెప్పాడు. ఈరోజు డాలర్‌తో రూపాయి విలువ ఎంతుందని సోనియా అడిగింది.

5900రూపాయలుగా వుంది మేడమ్ అని మన్మోహన్‌సింగ్ చెప్పాడు. త్వరగా 10వేల రూపాయలకు తీసుకెళ్లాలి. ఆ బాధ్యత మీదే అని సోనియా అంది. 40 రూపాయల నుండి 5900 రూపాయల దాకా తీసుకొచ్చింది నేనే కదా మేడమ్... మిగతాదాన్ని భర్తీ చేయలేనా? త్వరలోనే మీరు డాలర్ విలువను 10వేల రూపాయల్లో చూస్తారు... ఇది నా లక్ష్యం అంటూ అక్కడనుండి బయలుదేరాడు.

## వైభవంగా కవిత్రయ జయంత్యుత్సవాలు


జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జె.వి.రెడ్డి

తిక్కవరపు రామి రెడ్డి కవిత్రయ జయంతి సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని టౌన్‌హాలులో గతనెల 31వతేది ఈనెల 1,2 తేదీలలో నిర్వహించిన కవిత్రయ జయంత్యు త్సవ సభలు-2013 వైభవంగా జరిగాయి. శనివారం సాయంత్రం నన్నయజయంతి సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి.వి.రమణారెడ్డి, కస్తూరిదేవి విద్యాలయ కరస్పాండెంట్ జేవిరెడ్డి, కార్యదర్శి బివి.నరసింహం జ్యోతిప్రకాశంగావించారు. నన్నయ కవితా వైభవంపై టిటిడి పురాణప్రబోధ ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆచార్య జేడీ నాయుడు ఉపన్యసించారు. అనంతరం ఆయనకు నన్నయ అవార్డు, సత్కారం అందజేశారు. ఆదివారం జరిగిన సభకు సభాధ్యక్షులుగా అగస్త్యారెడ్డి వెంకురెడ్డి వ్యవహరించారు. విశ్రాంత సంస్కృతాంధ్ర భాషాచార్యులు ఆకొండి విశ్వనాథం కవిబ్రహ్మ తిక్కన కవితాతత్వముపై ఉపన్యసించి తిక్కన అవార్డును, సన్మానం అందుకున్నారు. సోమవారం జరిగిన సభకు సభాధ్యక్షులుగా పద్యకళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు రామచంద్రప్రసాద్ వ్యవహరించారు. ఎఱ్ఱన కవితా వైశారద్యంపై ఒంగోలు ఆంధ్ర పద్యకళాపరిషత్ అధ్యక్షులు చదలవాడ లక్ష్మీనరసింహారావు ఉపన్యసించి ఎఱ్ఱన అవార్డు, సత్కారం అందుకున్నారు. ఈ మూడు రోజులు సభాకార్యక్రమానికి ముందు ప్రముఖ సంగీత విద్వాంసులు జె.బాలార్క శిష్య రాంధ్రు మనస్విని, ఆశ్రితారెడ్డి, సంధ్య, హరిచందన, స్నేహ, మేఘనలు, ఆలపించిన అన్నమయ్య కీర్తనలు, భక్తిగీతాలాపనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో నగర పురప్రముఖులు గోవిందరాజు సుభద్రాదేవి, నలుబోలు బలరామయ్యనాయుడు, మోపూరు వేణుగోపాలయ్యనాయుడు, ఆచార్య ఆదిత్య, అల్లు భాస్కరరెడ్డి, ఆలూరు శిరోమణిశర్మ ఇంద్రగంటి మధుసూదన్, అబోతుదశయ్య, టంగుటూరు మహబూబ్‌లు పాల్గొన్నారు. ఈ సభా కార్యక్రమాలకు సంస్థ కార్యదర్శి సహస్ర సభాసింహం బి.వి.నరసింహం వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## బతుకుపోరులో.. బ్రహ్మలు..




ఊరుకాని ఊరు...జిల్లాకాని జిల్లా...రాష్ట్రంకాని రాష్ట్రం ....రాజస్థాన్ నుంచి పొట్ట చేతపట్టుకుని దాదాపు 20 ఏళ్లక్రితం నెల్లూరు వచ్చిన కొంత మంది రాజస్థానీ కుటుంబీకులు...

నెల్లూరు నగరంలో అక్కడక్కడ స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుని వినాయక ప్రతిమలు తయారుచేస్తూ జీవనం సాగిస్తు న్నారు. హిందువుల ఆరాధ్యదైవం, సకల విఘ్నాలు హరించే వినాయక చవితి పర్వదినం నాడు రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తం అంగరంగవైభవంగా జరుపుకొనే పండుగకు వినాయకుని భారీ విగ్రహాలను వివిధ ఆకృతుల్లో, ఆకర్షణీయంగా, అందంగా తయారుచేస్తూ తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. వీరంతా నెల్లూరునగరంలోని రమేష్‌రెడ్డి నగర్, మినీబైపాస్‌రోడ్డు, కొండాయపాలెంగేటు, పెద్దాసుపత్రి తదితర ప్రాంతాల్లోని ఖాళీస్థలాల్లో నివాసాలు ఏర్పరచుకుని వినాయక విగ్రహాలను తయారుచేస్తున్నారు. వినాయకుడు మూషికవాహనుడుగా, నెమలివాహన గదారూపుడై, గరుత్మంతునిపై కొలువుదీరిన విధంగా, పార్వతీపరమేశ్వరుల మధ్యన, నాగపడగలపై కొలువు దీరిన విధంగా, సమైక్యాంధ్ర గణపతిగా వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్నాడు. రమేష్‌రెడ్డినగర్ ప్రాంతంలో రాజస్థాన్‌కు చెందిన ధనరాజ్, దినేష్, మినీబైపాస్ రోడ్డు ప్రాంతంలో వుండే శీను తదితర చిన్నా, పెద్దా, ఆడామగ రేయింబవళ్లు విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు. వీరిని పలకరిస్తే వారి సాదక బాధకాలు, కష్టనష్టాలు గురించి వివరించారు. ప్రతియేడాది వినాయక చవితికి ఒక నెలరోజుల ముందు నుంచే ప్రతిమలు తయారుచేసేందుకు అవసరమయ్యే టెంకాయపీచు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పౌడర్, వివిధ రకాల రంగులు, స్ప్రేలు తెచ్చుకుని విగ్రహాల తయారీకి శ్రీకారం చుడతారు. గతయేడాది వినాయక చవితి ముందురోజుల్లో వర్షాలు పడడం వల్ల తయారు చేసిన విగ్రహాల్ని విక్రయించలేక పోవడం వల్ల ప్రతిమలు నిలిచిపోయి అధికమొత్తంలో నష్టపోయారు. ఈ యేడాది ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఎక్కువ ఇబ్బందులు తప్పడం లేదు. అదీగాక సమైక్యాంధ్ర ఉద్యమం ఒక ప్రక్క, ఖర్చులు ఎక్కువ పడంతో విగ్రహాలు ఏర్పాటుచేసే సంఖ్య తగ్గడం వల్ల నిరాశతో ఉన్నారు. గతంలో 5అడుగుల వినాయకవిగ్రహం పదివేల నుంచి 15వేలు వుండగా, ప్రస్తుతం 20వేలు పలుకుతుంది. ఒక విగ్రహం తయారు చేయడానికి రెండుమూడు రోజులు సమయం పడుతుంది. కుటుంబంలో ఉన్నవారు తలా ఒక పనిచేసి విగ్ర హాన్ని అందంగా కోరినరీతుల్లో తయారు చేస్తున్నారు. మరికొంత మంది ఇక్కడ విగ్రహాలను కొనుగోలు చేయకుండా ఇతర ప్రాంతాల నుంచి తెచ్చుకోవడం వల్ల కూడా వీరి వ్యాపారం లాభసాటిగాలేదు. మామూలుగా అయితే ప్రతియేడాది ఈ సమయానికి వినాయకప్రతిమలు విక్రయకేంద్రాల్లో అడ్వాన్సులు కట్టి బుక్ చేసుకునేవారు. కాని ఈయేడాది ఏ విక్రయకేంద్రంలో ఒక్కటీకూడా బుక్‌కాలేదంటే పరిస్థితులు అనుకూలించడం లేదు. పెరిగిన ధరలతో అన్నివర్గాల ప్రజలు సతమతమవు తున్నారు. దీంతో ప్రతిసెంటర్లో ఆర్భాటంగా నిర్వహించే కొంత మంది వెనక్కుతగ్గారు.

PDF Compressor Free Version



## మేషం



అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

వృత్తి వ్యాపారాలలో ఆదాయం పన్నులు చెల్లింపు జరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. దూరప్రయాణాలుంటాయి. కొత్త ఉద్యోగ ప్రయత్నాలకు అనుకూల సమయము. శుభకార్యాలు నిర్ణయం కాగలవు. భాగస్వామిక ఒప్పందాలు, కాంట్రాక్టులు, లీజులకు అనుకూల సమయము. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహిస్తారు.

## వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

యజమానులకు వర్కర్లతో సమస్యలు రావచ్చును. ఉద్యోగులు అధికారులతోను, పబ్లిక్‌తోను జాగ్రత్తగా మెలగండి. క్రొత్త ఉద్యోగవకాశాలు లభించగలవు. వ్యాపార విస్తరణ, క్రొత్త వ్యాపార సంస్థల ప్రారంభానికి ప్రయత్నాలు జరుపుతారు. ఆర్థిక వ్యవహారాలను, ఐయటీ ఇతర వ్యవహారాలను జాగ్రత్తగా నడుపుతారు. మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.


## మిథునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ధ్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

అనుకున్న పనులను నెరవేర్చుకొంటారు. శుభ కార్యాలు నిర్ణయంకావడం, కోర్టు వ్యవహారాలు, కేసులు పరిష్కార దిశగా సాగడం జరుగుతుంది. మీ సూచనలు, సలహాలను యాజమాన్యాలు పాటించగలవు. అదనపు ఖర్చులు అధికంగా ఉంటాయి. మీ ప్రయత్నాలు ఫలించి మంచి ఆర్థికావకాశాలు దొరకడం, ఆదాయం పెరగడం ఉంటుంది. విద్యార్థులకు మంచి అవకాశాలుంటాయి.


## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

అనుకున్నది నెరవేరే వరకు శ్రమపడుతుంటారు. షేర్లు లాభాలనందిస్తాయి. వివాహ ప్రయత్నాలు, దూర ప్రయాణాలు నిర్ణయంకాగలవు. పరిస్థితులు అవకాశాలను బట్టి నిర్ణయాలు తీసుకొంటారు. వారంలో కొంత అదనపు ఖర్చులుంటాయి. వైద్యన్యాయ కాంట్రాక్ట్ బిల్డర్ రంగాలలో అవకాశాలు దొరుకుతాయి. వ్యాపారవర్గాలకు అభివృద్ధి మందకొడిగా సాగుతుంది.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

విద్య, వైద్యపరముగు ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత కలదు. కొత్త వ్యక్తులతోను, విధి నిర్వహణలోను మితంగా మాట్లాడండి. అనుకున్న పనులు సానుకూలం కావడానికి బాగా శ్రమపడవలసి వస్తుంది. ఆర్థికంగా వృత్తి వ్యాపారపక్షాలకు బాగుండి ఆదాయం పెరుగుతుంది. కొత్తపెట్టుబడుల విషయంలో తొందరపడవద్దు. సోదరులకు మేలు జరుగుతుంది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ప్రభుత్వ అనుమతులు లభించగలవు. క్రొత్త కాంట్రాక్టులు లభించగలవు. కుటుంబంలో కొద్ది బేధాభిప్రాయాలుండి సర్దుబాటుకాగలవు. విలువైన వస్తువులు డబ్బు విషయాలలో జాగ్రత్త చర్యలు తీసుకొనవలసి ఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. యజమానులకు వర్కర్లతో సమస్యలురావచ్చు కాబట్టి జాగ్రత్త అవసరం. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకావకాశాలు పెరుగుతాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 06.09.2013 నుండి
తేది. 12.09.2013 వరకు

ఈ వారం మేషంలో కేతువు, మిథునంలో గురువు, కర్కాటకంలో కుజుడు, సింహంలో రవి, కన్యలో బుధుడు, తులలో శుక్ర శని రాహువులు, సింహ కన్యతులవృశ్చికరాశులలో చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము:

తేది 9 సోమవారము వినాయకచతుర్థి పర్వదినము.

### ముహూర్తములు

తేది 8 ఆదివారము ఉదయం గంట 6.45 నుండి 8.45లోగ కన్యాలగ్నమున వ్యాపార ప్రారంభము.

### భాద్రపద మాస శుక్ల పక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 06 | శుక్ర | పాడ్యమి | సా॥గం.5.11ని॥ |
| తేది. 07 | శని | విదియ | సా॥గం. 5.05ని॥ |
| తేది. 08 | ఆది | తదియ | సా॥గం. 4.32ని॥ |
| తేది. 09 | సోమ | చతుర్థి | సా॥గం. 3.30ని॥ |
| తేది. 10 | మంగళ | పంచమి | ప॥గం. 2.02ని॥ |
| తేది. 11 | బుధ | షష్ఠి | ప॥గం.12.15ని॥ |
| తేది. 12 | గురు | సప్తమి | ఉ॥గం.10.12ని॥ |


## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వైద్య విద్యా సంబంధమగు ఖర్చులెక్కువగా ఉంటాయి. రావలసిన బాకీలు కొంత అందుతాయి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. చేపట్టిన పనులందు ఏదో ఒకరూపంలో మెలికపడి ఆందోళనగా ఉంటుంది. ఆర్థికపరంగా తీసుకొనే నిర్ణయాలలో ఇతరుల సలహాలు పొందండి. వృత్తి వ్యాపారపరంగా అభివృద్ధి ఉంటుంది. ఆదాయం బాగుంటుంది.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఉద్యోగులు అధికారులతో సహచరులతో, పబ్లిక్‌తో జాగ్రత్తగా మెలగండి. స్థానమార్పులు కలుగవచ్చును. బంధుముఖ్యుల యొక్క అనారోగ్యవార్తలువింటారు. ఆడంబరాలకు పలుకుబడి పెంచుకొనడానికి ఎక్కువ ఖర్చులుంటాయి. అగ్రిమెంట్లు, స్థిరాస్తుల లావాదేవీలు వాయిదా వేసుకొనడం మంచిది. ప్రభుత్వ అనుమతులందు ఆలస్యంగాని, రద్దుకావడంగాని జరుగుతుంది.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

అనుకున్న పనులు సక్రమంగా నెరవేరుస్తారు. బంధుమిత్రులు యొక్క సహాయం పొందడం జరుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకొనండి. వృత్తి వ్యాపార పరిశ్రమ రంగాల వారికి మంచి అవకాశాలు లభించగలవు. ఆదాయం బాగుంటుంది. విద్యా ఖర్చులు కుటుంబఖర్చులు పెరిగినా ఇబ్బందులుపడరు. ఏదో విధంగా సర్దుకొంటారు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

స్థిరాస్తుల లావాదేవీలలో జాగ్రత్తపడండి. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం, రావలసిన బాకీలు రాక పోవడం ఉంటుంది. అధికారులకు ఉద్యోగులకు పని భారం పెరుగుతుంది. శుభకార్య ప్రయత్నాలలో అనుకూల వార్తలు వింటారు. బంధువర్గంలో నుండి అనారోగ్య వార్తలు వింటారు. వృత్తి వ్యాపారాలలో సామాన్య ఆదాయం ఉంటుంది. కష్టపడుతున్నా తగిన ప్రతిఫలం ఉండదు.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

గృహ, వస్తు, వాహన రిపేర్లు జరుపవలసి ఉంటుంది. స్త్రీలకు ఏదో ఒకవిధంగా ఖర్చులు వస్తుంటాయి. సమస్య లుండినచో రాజీమార్గంలో సర్దుబాటుకాగలవు. చేయదలచిన పనులందు చక్కని అవగాహన పథకాలతో ముందుకుపోతారు. ఆర్థికస్థితి బాగుండి వ్యాపారవృత్తి రంగాలలో అభివృద్ధి ఆదాయం ఉంటుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. దూరప్రయాణాలు ఏర్పడగలవు.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకొనండి. విద్యా వైద్య పరమైన అదనపు ఖర్చులుంటాయి. ఉద్యోగులకు అధికారుల సహకారం ఆదరణ బాగుంటుంది. అనుకున్న పనులకు ఆటంకాలు జరుగుతూ ఆందోళన కలిగిస్తాయి. కుటుంబసభ్యులతో అవగాహన కొరవడి ఇబ్బందులు పడతారు. పారిశ్రామిక వ్యాపార వృత్తి జీవనంలో ఆర్థికాభివృద్ధి అవకాశాలు లభించి ఆదాయం పెరుగుతుంది.

## రాజరాజేశ్వరీదేవి పూజల్లో జె.సి

మండల కేంద్రమయిన సంగంలోని రాజరాజేశ్వరి ఆలయంలో ఈనెల 1న సంగం తిరుమనకొండ రాజరాజేశ్వరీదేవి జ్ఞానపీఠం పీఠాధిపతి రాజరాజేశ్వరానందస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణార్థం తలపెట్టిన ఈ పూజల్లో సూర్యోదయానికి ముందే విశ్వేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవిలకు ఆవుపాలు, పంచామృతాలతో అభిషేకం చేసారు. అమ్మవారికి శ్రీసూక్తంతో అభిషేకం నిర్వహించి కుంకుమార్చన, పుష్పాభిషేకం చేసారు. తదుపరి పూర్ణాహుతి జరిపారు.

ఈ సందర్భంలో జాయింట్ కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు ఆత్మకూరు న్యాయవాది రమణయ్య, విఆర్వో ఆనందరావు, గూడూరు కృష్ణారెడ్డి దంపతులు పాల్గొనగా పండితులు సుబ్రహ్మణ్యశర్మ శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.

## పట్టుబడ్డ ఎర్రచందనం పదిలక్షలు

### ➤ మరి తరలిపోతున్నదో?

ఎర్రచందనం స్మగ్లింగ్ జిల్లాలో నిత్యకృత్యమైపోయింది. వెలుగొండ అడవులలో ప్రతిరోజూ ఏదో ఒక ప్రదేశం నుంచి వివిధ రకాలుగా ఈ విలువైన వృక్ష సంపద విదేశాలకు తరలిపోతోంది. పోలీసుసిబ్బంది పట్టుకున్నట్టు తెలియవస్తున్నది అందులో ఏ పాటిదో మరి. రకరకాల వస్తువుల చాటున ఎర్రచందనాన్ని దాచి స్మగ్లర్లు పోలీసుల కళ్లుగప్పి పట్టుకెళ్తుండగా అప్పుడప్పుడు దాడుల్లో పట్టుబడేది స్వల్పమేనని ప్రజల ఉవాచ. ఆగష్టు31న వాటర్‌ప్యాకెట్ల బస్తాలచాటున ఎర్రచందనం దుంగలను దాచి వెలుగొండ అడవుల నుంచి టాటా ఏసి వాహనంలో తరలిస్తుండగా పోలీసులకు సమాచారం అందింది. సోమశిల కండలేరు వరదప్రవాహపు కాలువ వెంబడి వాహనం వస్తున్నట్టు తెలిసి ఎస్సై పూర్ణచంద్రరావు సిబ్బందితో దాడిచేయగా స్మగ్లర్లు వాహనాన్ని వదిలి ఉడాయించారు. తమిళనాడు రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగిన నకిలీ స్టిక్కర్‌ను అంటించిన వాహనంలో రూ. 10లక్షల విలువచేసే 32 ఎర్రచందనం దుంగలను వాటర్ ప్యాకెట్ల బస్తాలమాటున దాచి రవాణా చేస్తుండగా పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. దుంగలు, వాహనాన్ని కోర్టు ద్వారా అటవీశాఖకు అప్పగిస్తామని ఈ సందర్భంగా పొదలకూరు సిఐ రోశయ్య తెలిపారు.

## ప్లాంటేషన్ పర్యవేక్షణ బాధ్యత వనసంరక్షణదే



సమావేశంలో ప్రసంగిస్తున్న చలపతిరావు

అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాంటేషన్ల పర్యవేక్షణ బాధ్యత వనసంరక్షణ సమితులదేనని కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చలపతిరావు పేర్కొన్నారు. నెల్లూరు వేదాయపాలెంలోని ఎంవీఎస్ కల్యాణ మండపంలో సోమవారం అటవీఅభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ వనాలను వనసంరక్షణ సమితి సభ్యులు ఆదాయవనరులుగా మార్చుకోవాలని సూచించారు. జామాయిల్ కొయ్యకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. అడవిలోని ఎర్రచందనం, టేకు తదితర వృక్షాలను నిరంతరం పరిరక్షిస్తుండాలన్నారు. వనసంరక్షణ సమితులు సంయుక్తంగా చేపట్టిన వనాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని సభ్యులకు చెక్కులరూపంలో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నాగేశ్వరరావు, స్క్వాడ్ డిఎఫ్ఓ హుస్సేనీ, కావలి సబ్ డిఎఫ్ఓ నాగభూషణం పాల్గొన్నారు.




## పెళ్లి సంబంధాలు

### వధువు కావలెను

1. 1985 అక్టోబర్ 11 జననం. ఎత్తు 5'7". చదువు యం.బి.బి.యస్, యం.యస్(జనరల్‌సర్జరి)గ్యాస్ట్రోఎంట్రాలజి. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్తివిలువ 10కోట్లు. స్వస్థలం బెంగుళూరు.
2. 1978 ఫిబ్రవరి 9జననం. ఎత్తు 5'10". చదువు యం.బి.ఏ(హోటల్ మేనేజిమెంట్) ఇంగ్లాండ్. వ్యాపారం ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్. ఆస్తి వాటా 15కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరు జిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
3. 1984 జూన్ 22 జననం. ఎత్తు 5'9". చదువు ఐ.పి.యస్(ఆలిండియా సెకండ్ ర్యాంక్. కర్ణాటక స్టేట్. ఉన్నతమైన రెడ్డి(గౌడకర్ణాటక) ఐ.పి.యస్ కుటుంబం. స్వస్థలం బెంగుళూరు ఆస్తివాటా 25కోట్లు.
4. 1981 జూన్ 8 జననం. ఎత్తు 5'6". చదువు బి.టెక్. ఉద్యోగం యాహూ, బెంగుళూరు. జీతం నెలకు 1,60,000/-. ఆస్తి విలువ 10కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయకుటుంబం. స్వస్థలం నెల్లూరు జిల్లా.
5. 1985 మే 14 జననం. ఎత్తు 6". చదువు యం.యస్(ఎలక్ట్రికల్ ఇంజనీర్) టెక్సాస్. ఉద్యోగం సీనియర్ స్టోరేజ్(నెటాప్) ఇంజనీర్. జీతం 1,25,000 డాలర్లు, సంవత్సరానికి. న్యూయార్క్ ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తి విలువ 10కోట్లు. స్వస్థలం చిత్తూరుజిల్లా, ప్రస్తుతనివాసం హైదరాబాద్.

### వరుడు కావలెను

6. 1988 సెప్టెంబర్ 23 జననం. ఎత్తు 5'7". చదువు యం.బి.ఏ, గీతంకాలేజ్, విశాఖపట్నం. ఉద్యోగం అసిస్టెంట్ మేనేజర్ బ్యాంక్ ఆఫ్ బరోడా, చెన్నై. ఆస్తివాటా 30లక్షలు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా.
7. 1988 సెప్టెంబరు 9 జననం. ఎత్తు 5'4". చదువు బి.డి.యస్(చెన్నై). ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తి విలువ 1కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా.
8. 1990 ఏప్రిల్ 13 జననం. ఎత్తు 5'5". చదువు యం.బి.బి.యస్(యస్.వి.మెడికల్ కాలేజి, తిరుపతి). ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తి విలువ 10కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1985 మే 23 జననం. ఎత్తు 5'5". చదువు యం.బి.బి.యస్(అనంతపూర్)(యం.డి). ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 90లక్షలు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
10. 1986 జూలై 3 జననం. ఎత్తు 5'5". చదువు బి.ఏ, యం.బి.ఏ(హైదరాబాద్). ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివాటా 15కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం మద్రాసు.



వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

# కల్యాణ వైభవం...!



నెలూరు మాగుంట లేఅవుట్ వాస్తవ్యులు డేగా చిన్నశ్రీనివాసుల రెడ్డి - రజనిల కుమార్తె **సంజన - హరీష్‌కుమార్‌రెడ్డి**(వరదిరెడ్డి శేషారెడ్డి - లక్ష్మిల కుమారుడు)ల వివాహం ఆగష్టు 25వ తేదీ నెల్లూరులో వైభవంగా జరిగింది. కొత్తజంటకు 'లాయర్' దీవెనలు.



శ్రీ నేతాజీ పైలెట్ హైస్కూల్ అధినేత ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి - వేదవతిల కుమార్తె **డా॥ అలేఖ్య - డా॥ సుబ్రామ్**(బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి - సుధారాణిల కుమారుడు)ల పెళ్ళి ఆగష్టు 30వ తేదీ నెల్లూరులో ఘనంగా జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.



నెల్లూరు రూరల్ పెద్దచెరుకూరు వాస్తవ్యులు గౌరినేని శ్రీనివాసులు మేనకోడలు **వినీష - సందీప్‌చౌదరి**(తణుకు వాస్తవ్యులు వలిమి నాగేశ్వరరావు - నాగేశ్వరిల కుమారుడు)ల కల్యాణం ఆగష్టు 30వ తేదీ నెల్లూరులోని సిపిఆర్ కల్యాణ మండపంలో జరిగింది. నూతనజంటకు 'లాయర్' శుభాకాంక్షలు.



కె.జి.కె కల్యాణ మండపం అధినేత కాటంరెడ్డి గోపాలకృష్ణారెడ్డి - కల్పనల కుమార్తె **వంశీప్రియరెడ్డి - మహేష్‌రెడ్డి**(తిరుపతి వాస్తవ్యులు ఇండ్లూరి సుబ్బరామిరెడ్డి - సుమతిల కుమారుడు)ల వివాహం ఆగష్టు 29వ తేదీ నెల్లూరులోని కె.జి.కె. కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. కొత్తదంపతులకు 'లాయర్' శుభాశీస్సులు.

# అన్నలూ.. పదవులు శాశ్వతం కాదు!

## ఆనం జయకుమార్‌రెడ్డి



దీక్షాశిబిరంలో ప్రసంగిస్తున్న ఆనం జయకుమార్‌రెడ్డి

అన్నలూ...పదవులు శాశ్వతం కాదని సమైక్యాంధ్రకు మద్దతుగా ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామాలు చేయాలని ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి లను ఉద్దేశిస్తూ మాజీ కార్పొరేటర్ ఆనం జయకుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమైక్యాంధ్రకు మద్దతుగా సోమవారం నెల్లూరు లోని న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాలకు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదులో సమైక్యాంధ్రకు మద్దతు ఇస్తున్న న్యాయవాదులపై తెలంగాణ వాదులు దాడులు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. తాను ఇతరుల రాజీనామాలు కోరే ముందు తమ ఇంట్లో ఉన్న సోదరులు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి పదవులు వదులుకోవాలని డిమాండ్‌చేశారు.

# కేసుల పరిష్కారానికి చొరవ చూపుతున్నాను

**- డిఎస్పీ చౌడేశ్వరి వెల్లడి**

తాను డిఎస్పీగా పదవిబాధ్యతలు స్వీకరించినినాటి నుంచి నేటి వరకు గతంలో ఏ డిఎస్పీ పరిష్కరించనటువంటి ఎస్సీ, ఎస్టీ కేసులను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవచూపానని, ఈ కేసుల విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నా కొంత మంది తనపై లేనిపోని ఆరోపణలు చేయడం బాధకలిగిస్తుందని గూడూరు డివిజన్ డిఎస్పీ చౌడేశ్వరి ఆవేదన వ్యక్తంచేశారు. తాను డిఎస్పీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి 88ఎస్సీ, ఎస్టీ కేసులు పెం డింగ్‌లో ఉన్నాయని వాటికి ఎటువంటి పరిష్కరంచూపక గతంలో పనిచేసిన డిఎస్పీలు పెండింగ్‌లో ఉంచి వెళ్ళారని, తాను వచ్చిన తరువాత ఈ కేసులను త్వరగా పరిష్కరించుటకు ప్రత్యేకశ్రద్ధ వహించానన్నారు. కాగా మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ ఉప్పాల సత్యనారాయణ తెలిపారు. గూడూరు పట్టణంలోని గడియారం స్థంభంకూడలి వద్ద డిఎస్పీ ఆదేశాల మేరకు ఆటోడ్రైవర్లకు బ్రీత్‌ఎనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1వటౌన్ సిఐ షరీఫ్ పాల్గొన్నారు.

# మళ్ళీ పవర్‌కట్

నెల్లూరీయులకు మళ్ళీ కరెంట్ కష్టాలు మొదలయ్యాయంటున్నారు విద్యుత్ అధికారులు. ఈమేరకు ఎస్‌పీడీసీఎల్ సియండి నుండి ఆగష్టు 31న జిల్లా కార్యాలయానికి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిసింది. నెల్లూరులో ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు. ఆత్మకూరు, కావలి, గూడూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేట తదితర మున్సిపాలిటీల్లో ఉదయం 9 నుంచి 10.30గంటల వరకు మధ్యాహ్నం 3 నుంచి 4.30గంటల వరకు మొత్తంమీద సిటీలో 2గంటలు, మున్సిపాలిటీల్లో 3గంటల పాటు కోతలను విధిస్తారు.

# సాగడమా.. ఆగడమా?

(మొదటిపేజీ తరువాయి)

వినిపించడం విశేషం. సమస్యలను పరిష్కరించకుండా విభజనపై ముందుకుపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమంటూ అందరూ హెచ్చరించారు. విభజనపై ముందుకు సాగడమా లేక ఆగడమా అనే సందేహం ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం ముందుంది. 13జిల్లాల్లోని 5కోట్ల మంది ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపకుండా, సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. అలావేస్తే సీమాంధ్ర ఇంకా ఉద్రిక్తంగా మారే అవకాశముంది. ఉద్యమం ఉధృతం నుండి ఉగ్రరూపంగా కూడా మారొచ్చు. విభజనకు ముందు సమస్యలన్నీ పరిష్కరించాలంటే వచ్చే ఎన్నికలలోపు సాధ్యమయ్యే పని కాదు. సీమాంధ్రుల సమస్యలకు పరిష్కారం చూపకుండా పార్లమెంటులో తెలంగాణబిల్లు పెట్టడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తే అందుకు ప్రతిపక్షాలు కూడా ఒప్పుకోవు. ఎన్నికలలోపు తెలంగాణ విభజన చేయకపోతే కాంగ్రెస్ అధిష్టానం ఆశించిన ప్రయోజనం నెరవేరదు. సీట్లు లక్ష్యంగా తెలంగాణ విషయంలో కాంగ్రెస్ తొందర పడింది. ఇప్పుడు దాని పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది.

# నినదించిన నెల్లూరు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు బుజబుజనెల్లూరు, అయ్యప్పగుడి మీదుగా వెంకటగిరి, రాపూరు, పొదలకూరు ప్రాంతాల వారు పొదలకూరురోడ్డు మీదుగా, ఆత్మకూరు, ఉదయగిరి, బుచ్చి, వింజమూరు ప్రాంతాల ప్రజలు జొన్నవాడరోడ్డు నుండి డికెడబ్ల్యు కళాశాల మీదుగా, కావలి, కోవూరు, అల్లూరువైపు నుండి వచ్చిన వాళ్లు మినీబైపాస్ మీదుగా ఏ.సి. స్టేడియంకు చేరుకున్నారు. ఇంతవరకు సీమాంధ్ర లోని ఏ జిల్లాలో జరగని విధంగా నెల్లూరులో సమైక్యసింహగర్జన జరిగింది. లక్షలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలిరాగా నెల్లూరులోని పలు స్వచ్ఛంద సంఘాలు, వివిధ సంస్థల వాళ్లు వచ్చినవారికి మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

సమైక్యాంధ్ర జేఏసీ నాయకులు ఏజేసీ పెంచలరెడ్డి, డిఆర్‌డి. బి.రామిరెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు పి.రవీంద్ర బాబు, మధుసూధనరావు, విద్యుత్ జేఏసీ రాష్ట్ర నాయకులు సాయిబాబు, రవాణాశాఖాధికారి రాంప్రసాద్, డిఈఓ రామ లింగం, రాజీవ్‌విద్యామిషన్ పి.ఓ కోదండరామిరెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ లెక్చరర్ల సంఘం నాయకులు డా॥ కృష్ణమూర్తిలు వేదికపైనే నిలబడి తమ ప్రసంగాలతో, సమైక్యాంధ్ర నినాదాలతో ఉద్యమజ్వాలను రగిలించారు.

# ఆగిన బ్రతుకులు

(2వ పేజీ తరువాయి)

ఆందోళనలు జరగడంతో వ్యాపారం సగానికిపైగా తగ్గిపోయింది. ఇక నిత్యావసరవస్తువులకు సంబంధించి రోజుకు 6కోట్ల రూపాయల చిల్లరవర్తకం జరిగేది. ఆందోళనలు మొదలైనప్పటి నుండి 4కోట్ల నుండి 5కోట్ల వరకు మాత్రమే వ్యాపారం జరుగుతుంది. ఆటోమొబైల్ రంగంపై కూడా సమ్మె ప్రభావం తీవ్రంగా వుంది. వాహనాలు ఆగిపోవడంతో ఆటోమొబైల్స్ వ్యాపారాలు తగ్గాయి. షెడ్లలో పనులు తగ్గాయి. దీంతో కార్మికుల పరిస్థితి దయనీయంగా వుంది. ఇలా అన్నిరకాల వృత్తులు, వ్యాపారులపై సమ్మె ప్రభావం పడింది. వ్యాపార, పరిశ్రమలను నమ్ముకున్న వేలాదిమంది కార్మికులు బాగా ఇబ్బంది పడుతున్నారు.

# గూడూరు డివిజన్ వార్తలు

## ఘనంగా జీవితబీమా వారోత్సవాలు



జ్యోతిప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ చౌడేశ్వరి

గూడూరులో జీవితబీమా 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో గూడూరు సబ్‌డివిజనల్ పోలీస్ అధికారిణి కె.చౌడేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థికవ్యవస్థలో జీవితబీమా రంగం పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. ప్రతి ఇంటికి ఒక జీవితబీమా పాలసీ ఉండే విధంగా బీమా సంస్థలు కృషి చేయాలన్నారు. బ్రాంచ్‌మేనేజర్ ఎస్.రామూ చౌహాన్ మాట్లాడుతూ భారతీయ జీవితబీమా సంస్థ బీమా రంగంలో అగ్రగామిగా ఉందని, దీనికి జీవితబీమా రంగంపై దేశప్రజల విశ్వాసం, ఏజెంట్ల కృషి, సిబ్బంది కృషి కారణమన్నారు. పాలసీదారులకు మెరుగైనసేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సిబ్బంది, ఏజెంట్లు, పాలసీదారులతో పాటు అసిస్టెంట్ బ్రాంచ్‌మేనేజర్ ఆంజనేయులు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ వర్ధంతి సందర్భంగా శాంతిహోమం



వైయస్సార్ విగ్రహం వద్ద శాంతిహోమం నిర్వహిస్తున్న కోడూరు మీరారెడ్డి

యువజన నాయకుడు కోడూరు మీరారెడ్డి ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ సెంటర్‌లోని వైయస్సార్ విగ్రహం వద్ద వేదపండితుల చేత శాంతి హోమం నిర్వహించారు. రాజశేఖర రెడ్డి కుటుంబం చల్లగా వుండాలని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన మహానేత రాజశేఖరరెడ్డి మృతి చెంది నాలుగేళ్లయినా నేటికీ రాష్ట్రంలోని ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆ మహానేత మృతితో రాష్ట్రం అల్లకల్లోలంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ ఆయన శాంతిహోమం ఆయన విగ్రహం ముందు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఆయన అనుచరులతో కలసి భారీమోటార్‌సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు.

## బ్రాహ్మణసేవా సంఘం సమైక్యర్యాలీ



రోడ్డుపై బైఠాయించిన బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు

గూడూరు బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో సమైక్యాంధ్రకు మద్దతుగా ర్యాలీ నిర్వహించి అనంతరం శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి ఘననివాళు లర్పించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘ నాయకులు కోట సునీల్, శ్రీకంఠి నాగ రాజారావు, ఇనకపల్లి శివప్రసాద్ మాట్లాడుతూ సమైక్యాంధ్ర కోసం అన్ని వర్గాల ప్రజలు పలు రకాల వినూత్న నిరసనలు చేపడుతున్నా సోనియాగాంధీ గుండె కరగడం లేదన్నారు. సీమాంధ్ర లోని మంత్రులంతా ఇకనైనా తమ పదవులకు రాజీనామాలు చేసి సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొనాలన్నారు. గూడూరు జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వీధులు చిమ్ముతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు, జేఏసీ నాయకులు మస్తానయ్య, రాజేంద్రప్రసాద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వైద్యులకు పదోన్నతి

గూడూరు క్లస్టర్ కార్యాలయంలో సీనియర్ ప్రజారోగ్యాధికారి డాక్టర్ చంద్రయ్య, కోటక్లస్టర్ సీనియర్ ప్రజారోగ్యాధికారి డాక్టర్ సుందర్‌రావులు పదోన్నతిపై బదిలీకానున్నారు. డాక్టర్ చంద్రయ్య అదిలాబాద్ జిల్లా వైద్యారోగ్యా శాఖ ఇడి అదనపు వైద్యారోగ్యశాఖధికారిగా, డాక్టర్ సుందర్‌రావు ఖమ్మంజిల్లా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ అదనపు వైద్యారోగ్యశాఖాధికారిగా పదోన్నతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. త్వరలో వారు బదిలీకానున్నారు.

## మూ'వీ'క్షణం




### సీమాంధ్ర ఫయర్
### నిర్మాతకు ఫియర్




సుబ్బి పెళ్లి ఎంకి చావుకొచ్చినట్లుగా అయ్యింది తెలుగు సినిమా పరిస్థితి. రాష్ట్ర విభజన ప్రకటనతో సీమాంధ్రలోని 13జిల్లాల్లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. రాష్ట్ర విభజన ప్రకటన ప్రభావం తెలుగుసినిమా పరిశ్రమపై తీవ్రంగా పడింది. విభజన ప్రకటన తర్వాత సీమాంధ్రలో చెలరేగిన ఆందోళనల మూలంగా రాష్ట్రంలో అసలు సినిమాలను విడుదల చేసే పరిస్థితే లేకుండా పోయింది. సినిమాలు పూర్తిచేసి కూడా నిర్మాతలు వాటిని విడుదల చేయడానికి జంకుతున్నారు. దాదాపు 40రోజులుగా రాష్ట్రంలో పెద్దహీరోల సినిమాలేవీ విడుదల కాలేదు. యువసామ్రాట్ నాగార్జున నటించిన 'జగద్గురు ఆదిశంకర' మాత్రమే ఇటీవల విడుదలైన పెద్దహీరో సినిమా అని చెప్పుకోవచ్చు. మిగతావన్నీ చిన్నసినిమాలే! పెద్దహీరోల సినిమాలు లేకపోవడంతో థియేటర్లలో ఈ చిన్నసినిమాలనే ఆడించాల్సి వస్తుంది. కాగా కేంద్రమంత్రి చిరంజీవి తనయుడు రాంచరణ్ హీరోగా నటించిన 'తుఫాన్'ను ఎట్టకేలకు ఈ నెల 6వ తేదీన విడుదల చేస్తున్నారు. నెలరోజుల క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా సమైక్యాంధ్ర ఆందోళనల కారణంగా వాయిదాపడింది. చిరంజీవి సమైక్యాంధ్రకు మద్దతు తెలపకపోవడంతో దానికి నిరసనగా 'తుఫాన్' సినిమాను అడ్డుకుంటామని సమైక్యవాదులు హెచ్చరిస్తున్నారు. ఈమేరకు ఇప్పటికే అన్నిజిల్లాల్లో 'తుఫాన్' సినిమా వాల్‌పోస్టర్లను తగలబెట్టారు. అలాగే రామ్‌చరణ్ నటించిన మరో సినిమా 'ఎవడు', పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ నటించిన 'అత్తారింటికి దారేది' చిత్రాల విడుదల కూడా సమైక్యాంధ్ర ఆందోళనల మూలంగా వాయిదా పడింది. సమైక్య ఉద్యమసెగ తెలుగు సినీపరిశ్రమకు బాగా తగిలింది. కొత్త సినిమా లేక థియేటర్లు వెలవెలబోతున్నాయి.

## రాష్ట్రాన్ని బాగుచేసింది వైయస్సే!

### ఎల్లసిరి గోపాల్‌రెడ్డి



వై.యస్.కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, పాశం సునీల్‌కుమార్, మల్లు విజయకుమార్‌రెడ్డి

రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజల సంక్షేమం కోసం పాటుపడింది దివంగత మహానేత, మాజీముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డే అని వైయస్సార్ పార్టీ కేంద్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి అన్నారు. రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఆ పార్టీ నాయకులు సోమవారం నిర్వహించారు. ముందుగా బనిగీసాహెబ్‌పేటలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అక్కడనుండి ప్రదర్శనగా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని అక్కడి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం టవర్‌క్లాక్ సెంటర్‌లో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాదాపు వేయిమందికిపైగా అన్నదానం నిర్వహించారు. మాజీమున్సిపల్ ఛైర్మన్, వైకాపా గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్లిన మహోన్నత వ్యక్తి రాజశేఖరరెడ్డి అయితే ఆయన అడుగుజాడల్లో ఆయన ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లడానికి ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి పోరాడుతుంటే ఆ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్.పద్మనాభరెడ్డి, మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, నెలబల్లి భాస్కర్ రెడ్డి, నాసిన నాగులు, మెట్టా రాధాకృష్ణారెడ్డి, పృధ్వి లక్ష్మీనారాయణ, పరమూరు సుబ్రహ్మణ్యం, ఇతర వైకాపా నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్ విగ్రహానికి పాలాభిషేకం



వైయస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బాలచెన్నయ్య

వైకాపా గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చెంతాటి బాలచెన్నయ్య ఆధ్వర్యంలో మార్కెట్‌సెంటర్‌లోని వైయస్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలచెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని, ఆయన ప్రవేశపెట్టిన పథకాల వల్ల అటు పేదలే కాకుండా ధనికులు సైతం లబ్ధిపొందారని, ఆ మహనీయుని మృతి ఈ రాష్ట్రానికి తీరనిలోటని, నాలుగు సంవత్సరాలుగా సాధించిపెట్టిన అధికారాన్ని కాంగ్రెస్ నాయకులు అనుభవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీకిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తాళ్బూరు శ్రీనివాసులు, రవికుమార్‌రెడ్డి, సుధాకరరెడ్డి, విజయలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వైకాపా నియోజకవర్గ నాయకుడు బత్తిన విజయకుమార్ అనుచరులు ఉదయభాస్కర్ తదితరులు వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

PDF Compressor Free Version

## నెల్లూరులో త్వరలో 825కోట్లతో
# భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ



సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, పక్కన ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, కమీషనర్ జాన్‌శ్యాంసన్

నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజలకు మురుగునీటి ఇబ్బందులు త్వరలో తొలగనున్నాయన్నారు. అండర్‌డ్రైనేజీ ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 825కోట్లు మంజూరు చేసిందన్నారు. అండర్ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రణాళిక తయారీని కోల్‌కత్తాకు చెందిన హేమియర్ జీకే డబ్ల్యు కన్సల్టెంట్ రూపొందించిందన్నారు. నగరంలో 12పంపింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారన్నారు. మురుగునీటిని నిల్వచేసి దానిని శుద్ధిచేసేందుకు అవసరమైన స్థలాన్ని అల్లీపురంలో 150 ఎకరాలు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరురూరల్, నగర శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఇంజనీర్ అంకయ్య, కమీషనర్ జాన్‌శ్యాంసన్, డిప్యూటీ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఎంఈ సంపత్‌కుమార్, కన్సల్టెంట్ ప్రతినిధి ఛటర్జీ, సిటీప్లానర్ సిద్ధిక్ పర్వేజ్‌లు పాల్గొన్నారు.

# మహిళలే ఉత్తమ గురువులు

తల్లి, తండ్రి, గురువు, దైవం అనే వరుసలో తల్లిదండ్రి తరువాత దైవంకన్నా మిన్నగా నిలిచే గొప్పస్థానం గురువుది. ప్రతి ఒక్క విద్యార్థికి జీవితాంతం గుర్తుండే ఒకేఒక్క వ్యక్తి, శక్తి గురువే. అలా తమ వృత్తిలో అత్యుత్తమ సేవలు అందించిన గురువులు, గురువిణులకు ప్రతి ఏటా, సెప్టెంబరు 5న గురుపూజోత్సవం జరుపుకోవడం మన ఆనవాయితీ. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడు ఐదుగురు మహిళా ఉపాధ్యాయినిలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసింది. గూడూరులోని ఎస్ఎం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని పి.మార్గరెట్ సులేఖ, నాయుడుపేటలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయిని జి.భారతి, మేనకూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ప్రమీలాదేవి, గుండాలమ్మపాళెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఆర్.రాజేశ్వరి, నెల్లూరులోని కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల సంగీత ఉపాధ్యాయిని పి.దేవసేన ఈ నెల 5న హైదరాబాదులో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా ఉత్తమఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు.

# అమ్మను హతమార్చిన ఆశబోతు

ధనం మూలం ఇదం జగత్ అన్నారేనాడో మహానుభావులు. విత్తాన్ని చూస్తే ఎటువంటివారికైనా చిత్తం మారిపోతుందన్నారు అనుభవజ్ఞులు. దాని మీద ఆశపుట్టిందా అంతే సంగతులు ఇహంపరం తెలియదు. అది ఏ రూపంలో వున్నా ఎవరిదైనా తన సొంతం చేసుకోవాలన్న దురాశగా మారి పోతుంది. దానికోసం ఎవరినైనా హతమార్చడానికి సైతం వెనుకాడకుండా చేస్తుంది. ఆ మత్తు అటువంటిది. ఆ పేరాశే ఓ పెద్దమనిషి కన్నతల్లినే హత్యచేసేలా చేసింది. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధి పేరారెడ్డిపల్లిలోని మాదాల అదివమ్మకు భర్తరోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆమె తనకున్న ముగ్గురు కుమారుల్లో ఆఖరి కుమారుడు వెంకటేశ్వర్లు దగ్గర వుంది. ఆస్తి పంపకాలలో ఆమె జీవనం కోసం ఎకరాపొలం తన పుట్టింటి వాళ్ళిచ్చివున్న అర ఎకరా, ఇంటిస్థలం కేటాయించారు. 23 ఏళ్ళ నుంచి అందరూ వేర్వేరుగా కాపురాలున్నారు. కాని ఇటీవల ఆత్మకూరు మున్సిపాలిటీగా మారడంతో పొలం, ఇంటి స్థలం ధరలు పెరగడం జరిగింది. దాంతో తల్లి ఆస్తిపై ఇద్దరు పెద్ద కుమారుల దృష్టిపడింది. ఆమె పొలాన్ని ఇంటిస్థలాన్ని తమకూ పంచాలని వాళ్ళు పట్టుబట్టారు. ఆమె తన ఆలనాపాలనా చూస్తున్న చిన్న కొడుకుకు ఇస్తానంది. వాళ్ళకి అది నచ్చలేదు. గొడవపడ్డారు. అదివమ్మ, చిన్న కొడుకు వెంకటేశ్వర్లు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఆదివారం రాత్రి పిలిపించి సమస్యను తర్వాత పరిష్కరిస్తామని చెప్పి పంపారు. సోమవారం ఉదయం పాలకేంద్రానికి పాలను పోసేందుకు వెళుతున్న అదివమ్మను పెద్దకొడుకు సుబ్బయ్య తన ఇంటి సమీపంలో రోకలిబండతో తలపై కొట్టాడు. దాంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలి మరణించింది.

## జగన్‌కు బాసటగా
# అమెరికాలో తెలుగువారి దీక్షలు



అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ నగరంలో భారతీయులు గాంధీపార్కుగా పిలుచుకొనేథామస్ జెఫర్‌సన్ పార్కులో 400మందికి పైగా తెలుగువారు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ చేస్తున్న దీక్షకు మద్దతుగా సమైక్యనినాదాలతో రిలే నిరాహారదీక్షను చేశారు. ఆగష్టు 30వతేదీ శనివారంనాడు జరిగిన ఈ దీక్షా కార్యక్రమంలో డాక్టర్ కొర్సపాటి శ్రీధర్‌రెడ్డితో పాటు కోడూరు కృష్ణారెడ్డి, జయచంద్రరెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, దేవిరెడ్డి సునీల్‌రెడ్డి, కృష్ణపాటి రమణారెడ్డి మరియు పుట్లూరు రమణారెడ్డిలు పాల్గొని సోనియాగాంధీ తీసుకొన్న ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా నినదించారు. జై సమైక్యాంధ్ర అంటూ తెలుగు వాడి వాణి అమెరికా నుండి ఢిల్లీదాకా వినిపించేలా తమ నిరసనను వినిపించారు. జైల్లో నుండే దీక్ష చేపట్టిన జగన్‌ను సమర్థిస్తూ, అమెరికాలోని వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ అభిమానులంతా ఇలాంటి కార్యక్రమాలను పలుప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు కొర్సపాటి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నాడు.

ఈ కార్యక్రమంలో ఆర్యమండ రవీంద్రనాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిల్లకూరు గోపిరెడ్డి, బొమ్మినేని సతీష్, ఉమామహేష్, నార్పల వెంకట్, కోన రవి, తోపదుర్తి ప్రభంద్, మాగంటి రాజశేఖర్, సుధాకరరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డిలతో పాటు ఇంకా అనేక మంది డల్లాస్‌లో నివసించే వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగువారు పాల్గొన్నారు.


# N.B.K.R.
## INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (AUTONOMOUS)

Established 1979

VIDYANAGAR - 524 413, SPSR Nellore Dt., A.P :: Website : www.nbkrist.org



**Affiliated to JNTU Anantapur w.e.f. 2013-14**

**Courses offered: ECE, CSE, EEE, Mech. & Civil**

Tuition Fee : Rs.54,000/- Prescribed by the Government.

- College Bus facility from Nellore, Gudur & Naidupeta.
- Fee Concession for Merit students

| EAMCET RANK | TUITION FEE |
|---|---|
| 1 – 10,000 | 35,000 /- |
| 10,000 – 20,000 | 50,000 /- |

EAMCET CODE NBKR

- All Faculty Members possess PhD /PG Degrees
- Year-wise separate Hostel facility is provided
- Newly constructed Hostel is provided exclusively for 1st year students
- Well protected enclosed hostel for girls
- 100% Ragging- Free environment
- Accredited by NBA, NAAC (UGC) with 'A' Grade.
- Only Institute with185 Acres of tranquil Campus in the entire S.V.U. Region
- 14 Acres exclusively for Indoor & Outdoor games
- Academic partner of Infosys Campus connect programme.
- Placement-oriented Soft skills & Training Programme from 2nd year onwards
- 100 % back- up Power generators with 600 KVA
- Digital Library – Access to International Journals
- Wi-Fi enabled Campus

for more details contact : Dr. C. Raveendra Reddy 94415 72755



Dr. I. Gopal Reddy
Former VC, JNTU
Chairman



Nedurumalli Ram Kumar
Correspondent



Dr. V.Vijaya Kumar Reddy
Director


Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.